సూర్య 17 వ వసంతంలోకి... www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 1 మార్చి 2024 | హైదరాబాద్




సంపుటి 17 | సంచిక 127
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ షష్టి రా.3.25, స్వాతి ఉ.9.16 వర్జ్యం మ.3.10 నుంచి మ.4.51
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.35 నుంచి 9.23 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.20 వరకు

# సూర్యఘర్‌కు కేబినెట్ ఓకే





6 లో

- సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు రూ.78వేల వరకు సబ్సిడీ..
- కోటి ఇళ్లకు ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు
- కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటు
- వెబ్‌సైట్‌లో గృహ వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరణ
- కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడి

సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్యులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా కేంద్రం సరికొత్త పథకం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దాని అమలు దిశగా మరో ముందడుగు పడింది. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కు కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. ఈ పథకంతో కోటి ఇళ్లకు ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించనుంది.రూ.75,021 కోట్లతో రూఫ్టాప్ సోలార్ స్కీమ్ కు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. 2025 నాటికి అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై రూఫ్టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు వెబ్సైట్లో గృాఎహ వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ ఈ పథకాన్ని తీసుకురానున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# బీజేపీ ఫస్ట్ లిస్ట్ రెడీ!



6 లో

- 100 మంది అభ్యర్థులతో తొలి జాబితా
- పలు రాష్ట్రాల కీలక నేతలతో అధిష్టానం చర్చలు
- జాతీయ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఖరారు
- జాబితా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్న నడ్డా, అమిత్ షా

*వచ్చే లోక్ సభ ఎన్నికల్లో టార్గెట్ 400ను చేధించాలన్న సంకల్పంతో ఉన్న బీజేపీ గెలువు గుర్రాలకోసం కసరత్తు ప్రారంభించింది. కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ కన్నా ముందుగానే 100 మంది అభ్యర్థులతో తొలిజాబితా ప్రకటించేందుకు బీజేపీ సన్నాహాలు పూర్తి చేసింది. ఢిల్లీలో జరిగిన ఆ పార్టీ జాతీయ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఈ జాబితా ఖరారైంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోంమంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల కీలక నేతలతో చర్చలు జరిపి ఈ జాబితాను రూపొందించారు.*

## లాభాల్లోనే సూచీలు



5 లో

- సెన్సెక్స్ 195 పాయింట్లు, నిఫ్టీ 31 పాయింట్లు చొప్పున లాభం
- సెన్సెక్స్ ఉదయం 72,220.57 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది

## ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు



6 లో

- ఫిరాయింపుల నిరోధక చట్టం నిబంధనలను ఉల్లంఘించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- బీజేపీకి అనుకూలంగా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఓటు వేశారని ఆరోపణలు

## వెంటనే టెట్ నిర్వహించాలి

- 11వేలు కాదు 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
- విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన నిరుద్యోగులు
- ఎంపీ ఆర్.కృష్ణయ్య



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ధరణి సరళతరం


ధరణిపై రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు శుభవార్త చెప్పింది. తాజాగా ధరణి మార్గదర్శకాలను విడుదల చేసింది. ధరణి సమస్యల పరిష్కార అధికారాలను కింది స్థాయి అధికారులకు బదలాయించింది. ఆర్డీవో, తహసీల్దార్లకు అధికారులు బదిలీ చేస్తూ ప్రకటన చేసింది. ఏ స్థాయి అధికారికి ఎలాంటి అధికారులు ఉంటాయో కూడా మార్గదర్శకాల్లో పొందుపరిచింది.



3 లో

- ఇక భూసమస్యలకు సత్వర మోక్షం
- రైతులకు శుభవార్త చెప్పిన రేవంత్ సర్కార్
- గత ప్రభుత్వ విధానాలకు ముఖ్యమంత్రి చెక్
- ధరణిలో కలెక్టర్లకు ఉన్న అధికారాలకు కత్తెర
- కిందిస్థాయి అధికారులకు బదలాయింపు

## నేడు ఢిల్లీకి చంద్రబాబు, పవన్ కల్యాణ్



2 లో

- షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో భేటీ
- బీజేపీతో పొత్తులపై అధికారిక ప్రకటనకు చాన్స్
- తమ పొత్తుకు బీజేపీ ఆశీస్సులు కూడా ఉన్నాయన్న పవన్
- ఇప్పటికే ఎన్డీయేలోకి కొత్త పార్టీలు వస్తున్నాయంటూ వ్యాఖ్యానించిన షా

## తెలంగాణలో ప్రభుత్వం
# ఏర్పాటుకు సిద్ధం

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అవినీతి అక్రమాలు తప్ప ప్రజాసంక్షేమం ఎక్కడా లేదని విమర్శ
- తెలంగాణ పసుపు ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతోందని వెల్లడి
- దేశ ముఖ చిత్రాన్ని మార్చే శక్తి బీజేపీకి మాత్రమే వ్యాఖ్య

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం కొమురం భీమ్ క్లస్టర్ విజయ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిన్న బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ పాలనలో అవినీతి అక్రమాలు తప్ప ప్రజా సంక్షేమం ఎక్కడా లేదని విమర్శించారు. ఇక్కడ సాగు అవుతోన్న పసుపు ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతోందన్నారు.



6 లో

## అంతో ఇంతో!




బీజేపీ,కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌లు పరేషాన్‌లో మనోళ్లు సార్

## గ్రూపు 1 పరీక్షల్లో
# కుట్ర కోణం



2 లో

- రైతులందరికీ లబ్ది చేకూర్చాలి
- విద్యార్థి, యువజన సంఘాల జేపీసీ చలో సీఎం కార్యాలయం ముట్టడికి సీపీఐ మద్దతు
- ప్రత్యేక హెూదా డిక్లరేషన్‌పై కాంగ్రెస్ పార్టీ సభకు సీపీఐ మద్దతు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

## మల్కాజిగిరిలో
# తేల్చుకుందాం.. రా



3 లో

- దమ్ముంటే రెండు లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు ప్రతినెల 2,500 రూపాయల చెల్లింపు, బీసీ ప్లాన్ అమలు చేయాలంటూ డిమాండ్
- మాజీ మంత్రి కేటీఆర్ సవాల్

## బిజెపిది జాతీయవాదం
# మత వాదం కాదు



2 లో

- విభజన చేసి ఓట్లు దండుకునే సిద్ధాంతం కాంగ్రెస్ పార్టీది
- అన్ని వర్గాలకు సంక్షేమం అందించడమే మోడీ ధ్యేయం
- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

## జగనన్న గుండెల్లో వాలంటీర్లకు ప్రత్యేక స్థానం



దేవరపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుండెల్లో వాలంటీర్లకు ప్రత్యేక స్థానం ఉందని, ఇక అంతకు మించిన అవార్డులు, రివార్డులు ఏం అవసరముందని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. వాలంటీర్లకు అవార్డులు, రివార్డులు అనేవి వారి ప్రతిభ, పనితీరు ఆధారంగా వస్తాయన్నారు. వాలంటీర్లు జీతం కోసం పనిచేసే ఉద్యోగులు కాదని.. గౌరవ వేతనం తీసుకుంటూ ప్రజా సేవ చేస్తున్నారని తెలిపారు. గురువారం దేవరపల్లి మండలం దేవరపల్లిలో ఎంపిడిఓ కార్యాలయం ఆవరణ లో నిర్వహించిన ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం మండలస్థాయి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని 310 మంది వాలంటీర్లకు అవార్డులు ప్రదానం చేసి పేరు పేరున పలకరించారు. గ్రామాల వారీగా అందరి వాలంటీర్లకు సన్మానం చేసి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ సువర్ణయుగం నెలకొల్పారని తెలిపారు. అవార్డు లు వచ్చినా, రాకపోయినా వాలంటీర్లు అందరూ సేవా వజ్రాలే అని అన్నారు. దేవరపల్లి-2 సచివాలయానికి చెందిన కొమ్మర రాధ, త్యాజంపూడి సచివాలయానికి చెందిన మారుమూడి చంద్రకళ లకు సేవా వజ్ర అవార్డులు రావడం పై హోంమంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డికి ప్రజా ప్రతినిధులు, నాయకులకు కంటే వాలంటీర్లు ఎక్కువ ఇష్టం అని తెలిపారు.వరుసగా మూడవ ఏడాది వాలంటీర్లకు వందనం పేరుతో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయడం ఎంతో సంతోషకరమన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందజేయాలన్నారు.

# ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు శరత్ టెర్రరిస్టా



- తీసుకెళ్లింది పోలీసులా? సైకో ముఠానా? ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
- అరెస్టు చేసినట్టు ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు? ● దిగిపోయే ముందు కూడా జగన్ సైకో చేష్టలు ● ఓటమి భయం ముఖ్యమంత్రి జగన్‌లో నిలువెల్లా కమ్మేసింది
- అక్రమ అరెస్టులపై న్యాయపోరాటం చేస్తాం

అమరావతి.... మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడిని మాచర్ల పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. పుల్లారావు తనయుడును శరత్‌ను తీసుకెళ్లింది పోలీసులా లేక సైకో జగన్ ముఠానా అంటూ ఆరోపించారు. ఆయన అరెస్టును అంత రహస్యంగా ఎందుకు ఉంచుతున్నారని.. ఆయనేమైనా టెర్రరిస్టా అని నిలదీశారు. శరత్ కు ఏమైనా హాని తలపెడతారేమోననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు.


మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు శరత్ను తీసుకెళ్లింది పోలీసులా? సైకో జగన్ తాడేపల్లి ముఠానా? టెర్రరిస్టుని అరెస్టు చేసినట్టు ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు? శరత్కి ఏమైనా హాని తలపెట్టారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఈ అక్రమ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రత్తిపాటి పుల్లారావు గారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది. ఎన్నికల్లో ఓటమి తప్పదని, బలమైన టిడిపి నేతలే లక్ష్యంగా సైకో జగన్ పన్నుతున్న కుతంత్రాలను తిప్పికొడతాం. శరత్ని తక్షణమే విడుదల చేయాలి. తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులపై న్యాయపోరాటం చేస్తాం. జగన్ దిగిపోయే ముందైనా ఇటువంటి సైకో చేష్టలు ఆపకపోతే, చాలా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని నారా లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

ఓటమి భయం వల్లనే - ప్రత్తిపాటి

ఓటమి భయం నిలువెల్లా కమ్మేసిన ముఖ్యమంత్రి జగన్ రోజురోజుకీ మరింత దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. రాజకీయ క్షేత్రంలో నేరుగా ఎదుర్కోలేక తనకు అలవాటైన తప్పుడు కేసులతో ప్రత్యర్థులపై వేధింపులకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కంపెనీలో డైరెక్టర్గా గానీ, కనీసం షేర్ హోల్డర్ కూడా లేని తమ అబ్బాయిపై కక్షతో జీఎస్టీ ఎగవేతల ఉల్లంఘనల కేసులు పెట్టడమే అందుకు తార్కాణమని నిప్పులు చెరిగారు. కంపెనీలో లేని, కంపెనీలతో సంబంధం లేని వ్యక్తికి జీఎస్టీ ఎగవేతలకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. గతంలోనూ ఇలానే బురదజల్లాలని చూశారని, ఇప్పుడు మరోసారి అదే పన్నాగం పన్నినట్లు కనిపిస్తోందని మండిపడ్డారు ప్రత్తిపాటి. తమకు సంబంధం లేని కంపెనీ పేరుతో దుష్ప్రచారానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీఎస్డీఆర్ఐ ద్వారా తప్పుడు కేసులు బనాయించారని, వాటికి భయపడేది లేదన్నారు ప్రత్తిపాటి.

# నేడు ఢిల్లీకి చంద్రబాబు, పవన్ కల్యాణ్

- షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో భేటీ ● బిజెపితో పొత్తులపై అధికారిక ప్రకటనకు చాన్స్
- తమ పొత్తుకు బీజేపీ ఆశీస్సులు కూడా ఉన్నాయన్న పవన్ ● ఇప్పటికే ఎన్డీయేలోకి కొత్త పార్టీలు వస్తున్నాయంటూ వ్యాఖ్యానించిన షా



అమరావతి.... వచ్చే నెలలో ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసే అవకాశమున్న నేపథ్యంలో టీడీపీ, జనసేన స్పీడ్ పెంచాయి. బీజేపీతో పొత్తుపై అధికారిక ప్రకటనకు రెడీ అయ్యాయి. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు దాదావు ఖరారు అయినట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటించడం తరువాయి అని రాజకీయ పరిణామాలను బట్టి చూస్తుంటే అర్థమవుతుంది. ఆ మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై కూడా చర్చలు కొలిక్కి వచ్చినట్లు సమాచారం. మార్చి 2వ తేదీన పొత్తులపై అధికారికంగా ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతకంటే ముందు శుక్రవారం టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హస్తిన పర్యటనకు వెళ్లేందుకు షెడ్యూల్ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. రెండు రోజుల పాటు ఢిల్లీలోనే ఇరువురు ఉండనున్నారు. బీజేపీ అధినాయకత్వంతో పొత్తులపై చర్చించనున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో చంద్రబాబు, పవన్ భేటీ కానున్నారు. పొత్తు, సీట్ల సర్దుబాటుపై చర్చించిన అనంతరం జేపీ నడ్డాతో కలిసి మార్చి 2న పొత్తులపై చంద్రబాబు, పవన్ అధికారిక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తుపై దాదావు క్లారిటీ వచ్చింది. ఇటీవల టీడీపీ, జనసేన అభ్యర్థుల ప్రకటన సందర్భంగా బీజేపీతో పొత్తు ఖాయమైందనేలా పవన్ క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పొత్తులో కలిసి వస్తుండటం వల్ల తాను సీట్లను తగ్గించుకున్నట్లు పవన్ స్పష్టం చేశారు. తమ పొత్తుకు బీజేపీ ఆశీస్సులు కూడా ఉన్నాయని తెలిపారు. ఇక బుధవారం తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ, జనసేన ఉమ్మడి బహిరంగ సభలో కూడా బీజేపీతో పొత్తు ఉంటుందంటూ పవన్ చెప్పేశారు. దీంతో మూడు పార్టీల పొత్తు లాంఛనమేనని తెలుస్తోంది.

టీడీపీ, జనసేన సీట్ల ప్రకటనకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు.. అమిత్ షా, జేపీ నడ్డాలతో సమావేశమయ్యారు. ఏపీలో బీజేపీతో పొత్తుపై సంప్రదింపులు జరిపారు. బీజేపీ కూడా పొత్తులో కలిసేందుకు రెడీగా ఉంది. చంద్రబాబుతో భేటీ తర్వాతి రోజు ఓ జాతీయ మీడియా ఛానెల నిర్వహించిన సదస్సులో ఏపీలో పొత్తులపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో పొత్తులపై త్వరలోనే క్లారిటీ వస్తుందని, ఎన్డీయేలోకి కొత్త పార్టీలు వస్తున్నాయంటూ వ్యాఖ్యానించారు. దీంతో టీడీపీ, జనసేనతో పొత్తు గురించే అమిత్ ఆ తరహా వ్యాఖ్యలు చేసినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. జగన్ను ఎన్నికల్లో ఎదుర్కోవాలంటే బీజేపీ అండ కూడా అవసరమని చంద్రబాబు భావిస్తున్నారు. దీంతో బీజేపీతో కలువుకునేందుకు సిద్దంగా ఉన్నారు.

అయితే పొత్తులో భాగంగా బీజేపీకి ఎన్ని సీట్లు ఇస్తారనేది కీలకంగా మారింది. అసెంబ్లీ కంటే లోక్సభ సీట్లను ఎక్కువగా బీజేపీ ఆశిస్తోంది. బీజేపీకి 9 అసెంబ్లీ, 5 లోక్సభ స్థానాలు కేటాయించే అవకాశముందని చెబుతున్నారు. జనసేన, బీజేపీకి కలిసి మొత్తంగా 33 అసెంబ్లీ, 8 పార్లమెంట్ స్థానాలు కేటాయించేలా ఒప్పదం కుదిరినట్లు వార్తలొస్తున్నాయి. పొత్తులపై అధికారిక ప్రకటన తర్వాత రెండు, మూడు రోజుల్లో రెండో జాబితా విడుదలయ్యే అవకాశముంది. ఇప్పటికే టీడీపీ, జనసేన కలిసి అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేశాయి. ఇందులో 99 సీట్లను అభ్యర్థులను ప్రకటించారు. జనసేన 24 సీట్లల్లో పోటీ చేయనుండగా.. తొలి జాబితాలో 5 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.

# మీరు సాహసం చేయలేకపోయారు



- మీ నిర్ణయాలు మీ చేతుల్లో ఉండవు : పవన్‌కు ముద్రగడ లేఖ ● అన్నీ మరిచి మీతో ప్రయాణించడానికి సిద్ధపడ్డానన్న ముద్రగడ ● చంద్రబాబు పరపతి పెరగడానికి మీరే కారకులు
- రెండేళ్లు సీఎం పదవి కోరి ఉండాల్సిందన్న కాపు నేత ముద్రగడ పద్మనాభం

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు కావు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం లేఖ రాశారు. మన ఇద్దరి కలయిక జరగాలని యావత్ కావు జాతి చాలా బలంగా కోరుకుందని లేఖలో ముద్రగడ పద్మనాభం తెలిపారు. జాతి కోరిక మేరకు తన గతం, తన బాధలు, అవమానాలు, ఆశయాలు, కోరికలు అన్నీ మరిచి మీతో ప్రయాణం చేయడానికి సిద్ధపడ్డానని చెప్పారు. ఏపీలో కొత్త రాజకీయ ఒరవడిని తీసుకురావడానికి చాలా బలంగా ప్రయత్నం చేద్దామని ఆశించానని, మీరు కూడా అదే ఆలోచనతో ఉన్నారని నమ్మానని తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు మీరు ఆ అవకాశం ఇవ్వలేదని చెప్పారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు టీడీపీ కేడర్ బయటకు రావడానికే భయపడ్డారని, దాదావు ఇళ్లకే పరిమితమయ్యారని, అలాంటి సమయంలో మీరు జైలుకు వెళ్లి వారికి భరోసా ఇవ్వడమనేది సామన్యమైన విషయం కాదని ముద్రగడ అన్నారు. చంద్రబాబు పరిపతి విపరీతంగా పెరగడానికి మీరే కారకులని బల్లగుద్ది చెప్పగలనని తెలిపారు. ప్రజలంతా మిమ్మల్ని ఉన్నత స్థానంలో చూడాలని తహతహలాడారని చెప్పారు. పవర్ షేరింగ్ కోసం ప్రయత్నించి 80 అసెంబ్లీ సీట్లు, రెండేళ్లు సీఎం పదవిని కోరి ఉండాల్సిందని ముద్రగడ అన్నారు. ఆ సాహసం మీరు చేయలేకపోవడం బాధాకరమని చెప్పారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో డబ్బు కోరడం కానీ, పదవుల కోసం పెద్ద నాయకుల గుమ్మాల వద్ద పడిగావులు కాయడం కానీ తాను ఎప్పుడూ చేయలేదని, ఆ పరిస్థితి రాకుండా చేయమని భగవంతుడిని తరచుగా కోరుకుంటానని తెలిపారు. మీ మాదిరి గ్లామర్ ఉన్నవాడిని కాకపోవడం, ప్రజల్లో పరపతి లేనివాడిని కావడం వల్ల మీ దృష్టిలో తాను లాస్ట్ గ్రేడ్ వ్యక్తిగా, తుప్పు పట్టిన ఇనుములాంటి వాడిగా గుర్తింపు పడటం వల్ల మీరు తన వద్దకు వస్తానని చెప్పించి కూడా రాలేకపోయారని ముద్రగడ ఆవేదన వ్యక్తం చేశారు. మీ నిర్ణయాలు మీ చేతుల్లో ఉండవని, ఎన్నో చోట్ల పర్మిషన్లు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. మీ పార్టీ పోటీ చేసే 24 మంది కోసం తన అవసరం రాదని, రాకూడదని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని లేఖలో పేర్కొన్నారు.


FORM IV

**Statement about ownership and other particulars about Newspaper " NEETI DINAPATRIKA SURYA" to be published in the first issue every year after the last day of February**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Warangal Karimnagar, Nalgonda and Ananthapur |
| 2. Periodicity of its publication | : | Daily (M) |
| 3. Printer's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. |
| 4. Publisher's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. |
| 5. Editor's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. |
| 6. Names and Address of Individuals who own the News Papers and partners or Shareholders holding more than one percent of the total capital. | : | 1.NUKARAPU PADMAJA, PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., 2. NUKARAPU GRISHMA PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., |

I, NUKARAPU PADMAJA, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

sd/-
**NUKARAPU PADMAJA**
Publisher.

Date: 01-03-2024


# గ్రూపు 1 పరీక్షల్లో కుట్ర కోణం

- రైతులందరికీ లబ్ధి చేకూర్చాలి ● విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ చలో సీఎం కార్యాలయం ముట్టడికి సీపీఐ మద్దతు ● ప్రత్యేక హోదా డిక్లరేషన్పై కాంగ్రెస్ పార్టీసభకు సీపీఐ మద్దతు ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రజాసమస్యలను పరిష్కరించి తద్వారా ఓటు పొందాలనే ఆలోచన చేయకుండా ప్రజల మధ్య చీలిక తీసుకువచ్చి మెజార్టీ ప్రజల ఓట్లు పొంది అధికారం నిలబెట్టుకోవాలని దుష్టపన్నాగాలు చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రస్థాయితో ధ్వజమెత్తారు. స్థానిక దాసరి భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు వ్యతిరేకంగా మెజార్టీ హిందువులను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర హోం మంత్రి పదే పదే సీఏఏ, ఎన్ఆర్సీ గురించి మాట్లాడుతన్నారని చెప్పారు. మైనార్టీలను కించపర్చటానికి ప్రయత్నిస్తున్నారు తప్ప ప్రజల సమస్యలను పరిష్కరించటానికి వారు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలనే ఆలోచన చేయకపోవటం అన్యాయం అన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సీఏఏ, ఎన్ఆర్సీ అంశాలను ముందుకు తెచ్చి కొత్త వివాదాలను తెరతీయటాన్ని తప్పుబట్టారు. బీజేపీ చర్యలను ఖండించారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం 2019 ఎన్నిక సందర్భంగా ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకు వచ్చి ధర్నా చేశారని చెప్పారు. అప్పుడు ప్రతిపక్ష నేత ఉన్న వైఎస్.జగన్మోహన్రెడ్డి తనకు ఎమ్మెల్యే సీట్లతో పాటు అధిక సంఖ్యలో ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తానని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. తరువాత వైసీపీ, టీడీపీ పార్టీలు ప్రత్యేక హోదా గురించి మాట్లాడకపోవటం విచారకరం అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి, యువజన సంఘాలు రాష్ట్రానికి ప్రత్యేక కావాలనే డిమాండ్తో మార్చి ఒకటవ తేదిన చలో ముఖ్యమంత్రి కార్యాలయం ఉద్యమానికి ఇచ్చిన పిలువుకు మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా డిక్లరేషన్ కోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన సభకు సీపీఐ మద్దతు ఇస్తుందన్నారు. ఆ సభలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తోపాటు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. హోదా అంశంపై ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. 2019 ఎన్నికల సందర్భంగా ప్రతిఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి గ్రూపు1, గ్రూపు 2 ఉద్యోగాలు, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన జగన్ యువతను మోసం చేశారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, అక్కినేని వనజ పాల్గొన్నారు.

### నాలుగేళ్లలో రాష్ట్రానికి

# లక్ష కోట్లకు పైగా వాస్తవ పెట్టుబడులు

- జగన్ హయాంలో మూడు రెట్లు పెరిగిన వాస్తవ పెట్టుబడులు
- కేంద్ర వాణిజ్య శాఖ గణాంకాల్లో బట్టబయలైన బాబు గ్రాఫిక్స్ గారడీ
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి 2019 నుండి 2023 వరకు 1 లక్ష 3వేల కోట్ల వాస్తవ పెట్టుబడులు వచ్చినట్లు రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. గత చంద్రబాబు హయాంలో 2014 నుండి 2018 వరకు రాష్ట్రానికి కేవలం రూ.32800 కోట్లు మాత్రమే వచ్చాయని అన్నారు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేందుకు పెట్టుబడుల విషయంలో గ్రాఫిక్స్ మాయాజాలం చేశారని అన్నారు. కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించిన గణాంకాలతో చంద్రబాబు బురిడీ మాటలు బట్టబయలయ్యాయని అన్నారు. రెండేళ్ల కరోనా కష్టకాలాన్ని సైతం అదిగమించి జగన్ సర్కార్ భారీ పెట్టుబడులు ఆకర్షించిందన్నారు. జగన్ ప్రభుత్వం 2022 లో రూ. 45,217 కోట్లు పెట్టుబడులు తెచ్చి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు.ఆరోగ్య భీమా పై జీఎస్టీ తగ్గించాలి : 144 కోట్లకు పైగా ఉన్న భారతదేశ జనాభాలో కేవలం 40 శాతం మంది మాత్రమే ఆరోగ్య భీమా కలిగి ఉన్నారని, ఆరోగ్య భీమా పై విధించిన జీఎస్టీ 5 శాతానికి తగ్గిస్తే, బీమా పొందే వారి సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందని విజయసాయి రెడ్డి అన్నారు. అయితే ఆరోగ్య భీమాపై 18 శాతం జీఎస్టీ విధించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాద న్నారు.ఈ దశాబ్దం చివరికి పేదరికం లేని భారత్ లక్ష్యం కావాలి : దేశంలో పేదరికం గణనీయంగా తగ్గుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ దశాబ్దం చివరికల్లా పేదరికం లేని భారత్ లక్ష్యం కావాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా దేశంలో ప్రతి కుటుంబం సొంత ఇళ్లు కలిగి ఉండాలన్నారు. ప్రజల ఆదాయం పెంచే చర్యలు చేపట్టడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఈ దిశగా సత్ఫలితాలు సాధిస్తున్నాయని విజయసాయి అన్నారు.

## టీడీపీ పాలన చూసి ఓటు వేయమని అడిగే ధైర్యం ఉందా?

- అవును వాళ్లిద్దరి మధ్య సమన్వయం ఉంది ● కేడర్ది మాత్రం ఎవరి దారి వారిదే
- చంద్రబాబు తలపై కాలు మోపి పాతాళానికి తొక్కేసేలా పవన్ వ్యాఖ్యలు
- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : పద్నాలుగేళ్ల తమ పాలనలో ప్రజలకు మంచి చేశామని ఓటు అడిగే దమ్ము, ధైర్యం చంద్రబాబు, పవన్ కళ్యాణ్కు ఉందా అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సవాల్ విసిరారు. గడచిన నాలుగేళ్ల 10 నెలల్లో మీ కుటుంబానికి మేలు జరిగిందనుకుంటేనే వైయస్ఆర్సీపీకి ఓటు వేయమని అడిగే దమ్మున్న ఏకైక సీఎం జగన్ అని పేర్కొన్నారు. గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. తాడేపల్లిగూడెంలో నిన్న జరిగిన టీడీపీ, జనసేన జెండా సభ అట్టర్ ఫ్లాప్ అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ల మధ్య మాత్రమే సమన్వయం ఉందని, ఆ రెండు పార్టీల కేడర్ మాత్రం ఎవరి దారి వారిదేగా ఉందని స్పష్టమవుతుందన్నారు. జెండా సభలో వామనావతారం ప్రస్తావన తీసుకురావడం చూస్తుంటే చంద్రబాబు నెత్తిమీద పవన్ తన మూడో కాలు పెట్టి పాతాళానికి తొక్కేసేలా ఉందని ఎద్దేవా చేశారు. ఆరు లక్షల మంది వస్తారని ఏర్పాట్లు చేసుకున్న జెండా సభకు సుమారు ముప్పై వేల మంది రావటం చూస్తుంటే చంద్రబాబు, పవన్ల మీద ప్రజలకు ఉన్న ఆదరణ ఏమిటో అర్థమైపోతుందన్నారు. ముఖ్యంగా చంద్రబాబుని ఆకాశానికి ఎత్తేస్తూ పవన్ చేసిన వ్యాఖ్యలను విన్న కావు సామాజిక వర్గ ప్రజలు తల కొట్టేసింట్లయ్యిందన్నారు. వంగవీటి రంగాను హత్య చేయించిన దగ్గర నుంచి ముద్రగడ పద్మనాభం కుటుంబానికి చేసిన ద్రోహం వరకు కావులు మరిచిపోలేదు అన్నారు. అటువంటి చంద్రబాబుని ధీరోదాత్తుడుగా అభివర్ణిస్తూ పవన్ మాట్లాడటం కావులు గుండెలు మండేలా చేశాయన్నారు. అవినీతి అనకొండ అని గూగుల్లో కొడితే చంద్రబాబు పేరు వస్తుంది. అటువంటి వ్యక్తిపై ఆధారపడాలి ఉండాలని పవన్ చెబుతుంటే జనసైనికులు బాధ పడ్డారని పేర్కొన్నారు. చంద్రబాబు పాలన చూసి ఓటు వేయమని అడిగే దమ్ము ఉందా అంటూ పవన్కు సవాల్ విసిరారు మంత్రి కొట్టు. తనని ఎవరు ప్రశ్నించకూడదు, ఎవరు సలహా ఇవ్వకూడదు అంటూ హెచ్చరించిన పవన్ కళ్యాణ్ జనసెన నాయకుల పట్ల మార్షల్లా వ్యవహరించాడని అన్నారు. దేశం యావత్తు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా సీఎం జగన్ పాలన ఉందన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు ఆయన్నే మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

## రాజధాని గ్రామాల్లో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పెన్షన్లు పెంపు

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పెన్షన్ల పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. అమరావతి రాజధాని గ్రామాల్లో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పెన్షన్ పెంచుతూ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇప్పటి వరకు ఇస్తున్న రూ.2,500 ను రెట్టింపు చేస్తూ రూ.5వేలకు పెంచింది. ఈ మేరకు అధికారులు జీవో విడుదల చేశారు. గతంలో గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో పెన్షన్ పెంచుతానని సీఎం జగన్ హామీ ఇచ్చారు. అమరావతి రాజధాని ప్రాంతంలో ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు ఇచ్చే మొత్తాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వం వారికి పెన్షన్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

## బిజెపిది జాతీయవాదం..మత వాదం కాదు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : మతం పేరుతో విభజన చేసి ఓట్లు దండుకునే సిద్ధాంతం కాంగ్రెస్ పార్టీ ది అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నిప్పులు చెరిగారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మైనారిటీ మోర్చా రాష్ట్ర స్థాయి సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బిజెపిది మతవాదం కాదని, జాతీయ వాదం అన్నారు. దేశం లో ఉన్న అన్ని వర్గాలకు సంక్షేమం అందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ధ్యేయమన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దుతో పాటు మైనారిటీ లకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని పిలుపు ఇచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ 108 ముస్లింలు కు పద్మాలు బిజెపి ప్రభుత్వం అందించిన విషయం ప్రస్తావిస్తూ మైనారిటీ ల్లో నైపుణ్యం ఆధారంగానే అన్నారు. మతం పేరుతో విభజన చేసి లబ్ధి పొందాలని కాంగ్రెస్ భావించిందన్నారు. అబ్దుల్ కలాం, బిస్మిల్లా ఖాన్ వంటి వారికి భారత రత్న లు ఇచ్చి గౌరవించిన ఘనత నరేంద్ర మోడీ ది అన్నారు. బిజెపి సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీ లకు ఇచ్చిన ప్రాధాన్యత వివరించారు. మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా తదితరులు ప్రసంగించారు.

## రాష్ట్రానికి రాజధాని లేకపోవడం సిగ్గుచేటు



అనకాపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర అనకాపల్లిలో కొనసాగుతోంది. రోలుగుంట మండలం జేపీ అగ్రహారంలో గురువారం ఆమె పర్యటించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన పార్టీ కార్యకర్త సుర్ల దేవుడమ్మ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. టీడీపీ వారి కుంటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. 50 రోజులపాటు యుద్ధం జరగబోతోందని, దాన్ని ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధించాలని కార్యకర్తలకు పిలువునిచ్చారు. రాష్ట్రానికి రాజధాని లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. మహిళలను హింసించడమే వైసీపీ ధ్యేయంగా పెట్టుకుందని ఆరోపించారు.

# బాడ్మింటన్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో కాంస్య పతకం

## మేఘనారెడ్డికి ముఖ్యమంత్రి అభినంధన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఈ నెల ఫిబ్రవరి 21 నుంచి 25 వరకు ఉగాండాలో జరిగిన బాడ్మింటన్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్- 2024 లో కాంస్య పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేఘన రెడ్డి ని అభినందించారు. దేశం గర్వించేలా బ్యాడ్మింటన్ క్రీడలో పథకం సాధించిన మేఘనను సిఎం ఆశీర్వదించారు. గతంలో పలు అంతర్జాతీయ పథకాలు సాధించింది. ఉగాండా అంతర్జాతీయ సిరీస్ 2023 లో బంగారు పతకం, కంపాలా ఇంటర్నేషనల్ 2023 లో వెండి పతకం, బహ్రెయిన్ ఇంటర్నేషనల్ సిరీస్ 2023 లో కాంస్య పతకం, ఇన్ఫోసిస్ సీనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్-2024 లో కాంస్య పతకం, జాతీయ క్రీడలు 2023 గోవాలో కాంస్య పతకాలు సాధించింది.మేఘనా రెడ్డి స్వస్థలం మహబూబ్నగర్ జిల్లా. మేఘన తండ్రి రవీందర్ రెడ్డి రాష్ట్ర పోలీసు శాఖలో డీఎస్పీగా పనిచేస్తున్నారు, తల్లి శ్యామలత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు.

ప్రస్తుతం మేఘనా మెహదీపట్నంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో బీఏ డిగ్రీ చదువుతోంది. ప్రస్తుతం ఆమె ఖేలో ఇండియా పథకం కింద బెంగళూరులోని ప్రకాష్ పదుకొనే బ్యాడ్మింటన్ అకాడమీలో బ్యాడ్మింటన్ శిక్షణ పొందుతోంది.

ఆమె అండర్-13, అండర్-15 కేటగిరీలతో పాటు అన్ని వయసుల విభాగాల్లో భారతదేశంలో అగ్రస్థానంలో నిలిచింది. మేఘన ఇప్పటివరకి మొత్తం 32 దేశీయ, అంతర్జాతీయ పతకాలు సాధించింది.





# ధరణి సరళతరం

● ఇక భూసమస్యలకు సత్వర మోక్షం ● రైతులకు శుభవార్త చెప్పిన రేవంత్ సర్కార్ ● గత ప్రభుత్వ విధానాలకు ముఖ్యమంత్రి చెక్ ● ధరణిలో కలెక్టర్లకు ఉన్న అధికారాలకు కత్తెర ● కిందిస్థాయి అధికారులకు బదలాయింపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ధరణిపై రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు శుభవార్త చెప్పింది. తాజాగా ధరణి మార్గదర్శకాలను విడుదల చేసింది. ధరణి సమస్యల పరిష్కార అధికారాలను కింది స్థాయి అధికారులకు బదలాయించింది. ఆర్డీవో, తహసీల్దార్లకు అధికారులు బదిలీ చేస్తూ ప్రకటన చేసింది. ఏ స్థాయి అధికారికి ఎలాంటి అధికారులు ఉంటాయో కూడా మార్గదర్శకాల్లో పొందుపరిచింది. గతంలో భూ సమస్యలు వస్తే కలెక్టర్ స్థాయి నుంచి పరిష్కారానికి అవకాశం ఉండేది. దీంతో చాలా భూ సమస్యలు రావడం.. అవన్నీ కలక్టర్లే పరిష్కరించాల్సి రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. కింది స్థాయి అధికారులకు అధికారం లేకపోవడంతో చిన్న సమస్య అయినా కలెక్టర్ వరకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో సమస్య పరిష్కార అధికారాలను కింద స్థాయి అధికారులకు బదలాయించారు.

దీంతో తహసీల్దార్లు, ఆర్టీవోలు కూడా ధరణిలో పరిష్కారాలు చేయ నున్నారు. దీంతో రైతులు సమస్యలు త్వరగా పరిష్కారం కానున్నాయి. ఇప్పటికే దీనికి సంబంధించి మంత్రివర్గ సబ్ కమిటీ కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక ను సైతం సమర్పించడం జరిగింది. నిర్దిష్టమైన గడువులోగా సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. అంతే కాకుండా గత ప్రభుత్వ హయాంలో అపరిష్కృతంగా ధరణి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు .ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నప్పటికీ తాజాగా మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది .కిందిస్థాయి అధికార యంత్రాంగానికి కూడా అధికారాలను బదలాయించింది. గత ప్రభుత్వ హయాంలో ధరణి సమస్య పరిష్కారం కావాలంటే ఖచ్చితంగా కలెక్టర్ స్థాయి అధికారి వద్దకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో రైతులు, ప్రజలు, భూ యజమానులు అనేక ముప్పు తిప్పలు పడ్డారు .ఈ విషయమై ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానంగా ఫోకస్ చేశారు .ప్రభుత్వం రాగానే ఉపశమనం కలిగిస్తామని ప్రకటించారు. ఆ దిశగానే ధరణి పై ప్రత్యేకంగా చొరవను ప్రదర్శించారు.

# మల్కాజిగిరిలో తేల్చుకుందాం.. రా

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

● దమ్ముంటే రెండు లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు ప్రతినెలా 2,500 రూపాయల చెల్లింపు, బీసీ ప్లాన్ అమలు చేయాలంటూ డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల గడువు సమీపించింది. మార్చి రెండో వారంలో షెడ్యూల్ వెలువడటం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ ఎన్నికలను ఎదుర్కొనడానికి ముమ్మర కసరత్తు సాగిస్తోన్నాయి. గెలువు గుర్రాల వేటలో పడ్డాయి. తెలంగాణలో మొత్తం 17 లోక్సభ స్థానాలు ఉండగా.. అత్యధికం బీఆర్ఎస్ ఖాతాలో ఉన్నాయి. తొమ్మిది స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతోంది. నాలుగు చోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఏఐఎంఐఎం ఒక స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సంఖ్యను భారీగా పెంచుకునే ప్రయత్నాల్లో ఉంది కాంగ్రెస్ పార్టీ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని లోక్సభ పోలింగ్లోనూ కొనసాగించాలని భావిస్తోంది. అటు ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి ఇదే పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయాన్ని అధిగమించేలా లోక్సభ స్థానాలను గెలచుకోవడానికి కసరత్తు సాగిస్తోంది. మల్కాజ్గిరి లోక్సభ స్థానాన్ని గెలుచుకోవడం ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఇదివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడి నుంచే లోక్సభకు ఎన్నికైన విషయం తెలిసిందే. అసెంబ్లీకి ఎన్నికైన తరువాత తన లోక్సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

రేవంత్ రెడ్డి సొంత లోక్సభ స్థానం కావడం వల్ల ఇక్కడ గెలిచి తీరాలనే పట్టుదలతో ఉంది కాంగ్రెస్. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్కు మామ అయిన కంచర్ల చంద్రశేఖర్ రెడ్డికి మల్కాజ్గిరి లోక్సభ టికెట్ ఇవ్వాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు. ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి సైతం దీనిపైనే కన్నేసిన నేపథ్యంలో- మల్కాజ్గిరి లోక్సభ స్థానం హాట్ సీట్గా మారింది. రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. తామిద్దరం మల్కాజ్గిరి లోక్సభ బరిలో తేల్చుకుందాం రా అంటూ ఛాలెంజ్ చేశారు. తాను సిరిసిల్ల ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తానని, కొడంగల్ శాసన సభ సభ్యత్వానికీ రాజీనామా చేసి, తనతో పోటీ పడటానికి రావాలంటూ ఆహ్వానించారు. సేఫ్ గేమ్ ఆడొద్దంటూ హితవు పలికారు. రేవంత్ రెడ్డి గుర్తింపు కోసం వెంపర్లాడుతున్నాడని, ఐడెంటిటీ క్రైసిస్తో బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు కేటీఆర్. తానే ముఖ్యమంత్రిని, తానే పీసీసీ అధ్యక్షుడిని అంటూ చెప్పుకొంటూ తిరుగుతున్నాడని కేటీఆర్ అన్నారరు. రేవంత్కు దమ్ముంటే రెండు లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు ప్రతినెలా 2,500 రూపాయల చెల్లింపు, బీసీ ప్లాన్ అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. రేవంత్కి ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ ఉందని వ్యాఖ్యానించారు.



# ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ భూస్థాపితం

● కేటీఆర్ రాజీనామా చేసిరా ● మల్కాజ్ గిరి ఎంపీగా పోటీ చేస్తే ఓడిస్తాం ● నీ స్థాయికి సీఎం రేవంత్ రెడ్డి కాదు ● ఎంపీ ఎన్నికల్లో గెలిచేది మల్కాజ్ గిరిలో కాంగ్రెస్‌యే ● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేటీఆర్ దమ్ముంటే నీ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో పోటీచేయాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేటీఆర్ కు సవాల్ విసిరారు. గురువారం రాత్రి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కూకట్ పల్లిలోని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టెంపుల్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద నిర్వహించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్లమెంట్ ఇంఛార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన సవాలు పై ఘాటుగా స్పందించారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓడించినా ఇంకా బుద్ధి రాలేదని, కాళేశ్వరం అవినీతి మీద సమాధానం చెప్పకుండా చలో మేడిగడ్డ పేరుతో పిలువునిచ్చి ప్రజలను తప్పుదోవ పాటిస్తున్నారని విమర్శించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిపించినందకు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన 6 గ్యారంటీల పథకాల అమలుతో ప్రజలు కాంగ్రెస్కు పూర్తి మద్దతు తెలువుతున్నారన్నారు. కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజక వర్గ ఇంఛార్జి బండి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు ఇతర పార్టీలకు చెందిన మేకల మైఖేల్, సంజీవరావు, శ్రీకాంత్ పటేల్, వులి శివ, హజ్మా, రామారావు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గాలి బాలాజి, కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, తూము సంతోష్ కుమార్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, శేరి సతీష్ రెడ్డి, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు షాక్



## బీజేపీలో చేరిన ఎంపీ రాములు

● తరుణ్ ఛుగ్ సమక్షంలో బీజేపీలో చేరిన రాములు ● బీఆర్ఎస్ మునిగిపోయిన పడవ అన్న తరుణ్ ఛుగ్ ● మోదీ పని తీరు చూసి బీజేపీలో చేరానన్న రాములు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: లోక్ సభ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నాగర్ కర్నూల్ ఎంపీ రాములు బీజేపీలో చేరారు. గురువారం ఢిల్లీ లోని బీజేపీ జాతీయ కార్యాలయంలో రాములు ఆయన కుమారుడు కల్వకుర్తి జడ్పీటీసీ మెంబర్ భరత్ తో కలిసి బీజేపీ రాష్ట్ర ఇన్చార్జ్ తరుణ్ ఛుగ్, కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా తరుణ్ ఛుగ్ మాట్లాడుతూ ఎంపీ రాములు మచ్చలేని మనిషి అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీది ముగిసిపోయిన అధ్యాయమని అదొక మునిగిపోయిన పడవ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నియంతృత్వ పోకడలను భరించలేకే ఆ పార్టీని ప్రజలు ఓడించారని అన్నారు. రాములు సేవలు బీజేపీకి ఎంతో అవసరమని చెప్పారు. గత పదేళ్లలో ప్రధాని మోదీ అమలు చేసిన సంక్షేమ పథకాలే బీజేపీని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని అన్నారు. రాములు మాట్లాడుతూ... సమాజం కోసం పని చేస్తున్న వారు ప్రతిరోజూ దేశంలో ఏదో ఒక ప్రాంతం నుంచి బీజేపీలో చేరుతూనే ఉన్నారని చెప్పారు. పేదరికానికి వ్యతిరేకంగా మోదీ యుద్ధం చేశారని కితాబునిచ్చారు. దేశ ఖ్యాతిని ప్రపంచం నలువైపులా విస్తరించిన వ్యక్తి మోదీ అని.. ఆయన పనితీరును చూసి బీజేపీలో చేరానని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రాములతో పాటు డీసీసీబీ చైర్మన్ జక్కా రఘునందన్ రెడ్డి, వనపర్తి జడ్పీ చైర్మన్ లోక్నాథ్రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ స్టేట్ ప్రెసిడెంట్ పురుషోత్తమ్ రెడ్డి పార్టీలో చేరారు.

ఈకార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, ఓబీసీ మోర్చా నేషనల్ మెంబర్ పేరిక సురేష్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీ కే అరుణ, పొంగులేటి సుధాకర్రెడ్డి, తల్లోజు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సీఎంకు అవగాహన

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల అవసరాలు, వారికి అందాల్సిన సంక్షేమం గురించి పూర్తిగా అవగాహన ఉందని, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా పదవి బాధ్యతలు తీసుకున్న, కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, తనను చైర్మన్గా నియమించిన ముఖ్యమంత్రిని రెండు రోజుల క్రితం కలసి ధన్యవాదాలు తెలిపిన సందర్భంలో రాష్ట్ర జర్నలిస్టుల సమస్యల గురించి క్షుణ్ణంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వ స్థలాలను గుర్తించవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్న దని తెలిపారు. హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఒకే చోట కాకుండా నగరానికి నాలుగు వైపుల గుర్తించి ఎవరికి ఎక్కడ ఇష్టముంటే అక్కడనే ఇస్తే బాగుంటుందని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో పనిచేసే విధంగా ఆదేశాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. లేదా జర్నలిస్ట్ కూడా కొంత సొమ్మును హెల్త్ కార్డు కోసం కట్టి మంచి చికిత్స అన్ని ఆసుపత్రులలో పొందే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్, ఇంటి స్థలం, హెల్త్ కార్డు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి ముఖ్య పౌర సంబంధాల అధికారి, అయోధ్య రెడ్డి, జర్నలిస్ట్ పక్షపాతి అని, ఆయన సహకారంతో జర్నలిస్టులకున్న సమస్యలను అధిగమించడానికి కృషి చేస్తానని అన్నారు.ఇండ్ల స్థలాల విషయంలో న్యాయపరమైన ఇబ్బందులు ఉంటే అడ్వకేట్ జనరల్ సలహా తో పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి ముఖ్య పౌర సంబంధాల అధికారి, అయోధ్య రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో కొంత కాలయాపన జరిగిన విషయం వాస్తవమని, వారికి గౌరవప్రదంగా రావలసిన ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని అన్నారు, త్వరలోనే దీనిని పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ, ప్రత్యేక కమిషనర్, హనుమంతరావు మాట్లాడుతూ జర్నలిజం లో పుట్టి, పెరిగి వారి అవసరాల గురించి క్షణం క్షణం ఆలోచించే వ్యక్తి శ్రీనివాసరెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ గా రావడం జర్నలిస్టుల అదృష్టమని అన్నారు.

# యువత కన్న కలలు నేడు సాకారం

● 178 మంది వీఆర్వోల కుటుంబాలకు కారుణ్య నియామకాలు ● ఉద్యోగుల పక్షపాతి ప్రభుత్వం మాది ● రెవెన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఒకనాడు తెలంగాణ నిరుద్యోగ యువత కన్న కలలు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లో సాకారం అవుతున్నాయని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోలీస్, స్టాఫ్ నర్స్, గురుకులం, సింగరేణి... మూడు నెలల లోపే 23 వేల ఉద్యోగాలను భర్తీ చేసాం, 63 అదనపు పోస్టులతో గ్రూప్ వన్ , 11062 పోస్టులతో మెగా డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేసి ఉద్యోగాల భర్తీ కి చర్యలు చేపట్టామని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో, అనేక కారణాలతో మరణించిన 178 మంది వీఆర్వోల కుటుంబాలకు కారుణ్య నియామకం చేపట్టాలని వచ్చిన విజ్ఞప్తిల మేరకు నియామకాలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ జారీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గత 2020 సంవత్సరంలో వి.ఆర్.ఓ వ్యవస్థను రద్దు చేస్తూ కొత్త చట్టం అమలులోకి తెచ్చింది. చట్టం అమలులో భాగంగా వి.ఆర్.ఓ లను ఇతర డిపార్ట్ మెంట్ లలో సర్దుబాటు చేస్తూ ఉన్న క్రమంలో కొంత మంది వి.ఆర్.ఓ ఉద్యోగులు మనోవేధనకు గురై ఆకాల మరణం చెందారు. ఆ కుటుంబాలకు న్యాయం చేసే విధంగా కారుణ్య నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. వి.ఆర్.ఓ ల సమస్యలపై దృష్టి సారించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని సదుద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారితో పలుమార్లు చర్చించి, సానుకూల నిర్ణయం తీసు కోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో వి.ఆర్.ఓ వ్యవస్థ రద్దు చేయడం వలన విది నిర్వహణ చేస్తున్న వి.ఆర్.ఓ లు తీవ్రంగా నష్టపోయార ని వారి సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించి ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించి ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అమలు కోసం రెవెన్యూ శాఖను పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు .

# కాంగ్రెస్ విజయం లక్ష్యంగా పనిచేద్దాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్టీలో అంకిత భావం నిబద్ధతతో పనిచేసే క్యాడర్ కు , నేతలకు కచ్చితంగా ప్రాధాన్యతను కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు టి పి సి సి ప్రెసిడెంట్ అనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎక్కడైనా లోటుపాట్లు జరిగిన పక్షంలో తమ దృష్టికి తేవాలని సూచిం చారు. తెలంగాణ రాష్ట్ర సచివాల యంలో టిపిసిసి అధికార ప్రతినిధి ప్యాట రమేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాకు చెందిన మరియు పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. తాజా పరిణామాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు మరియు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాల్సిన ఆవశ్యకతపై కూడా చర్చించారు.

# అసెంబ్లీకి ఎందుకు కేసీఆర్ రాలేదో చెప్పాలి

● పిల్లర్స్ కృంగిన విషయం నిజం కాదా
● నిబంధనలు ఉల్లంఘించింది కేసీఆర్
● ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మేడిగడ్డ సందర్శన కు ముందు కెసిఆర్ అసెంబ్లీ కి ఎందుకు రాలేదో ప్రజలకు చెప్పాలని ప్రభుత్వ విప్ రామచందర్నాయక్ డిమాండ్ చేశారు. గురువారం అసెంబ్లీ కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడిగడ్డ కు వెళ్లి వాస్తవాలు ప్రజలకు చెప్పాలన్నారు. పిల్లర్స్ కుంగిన విషయం నిజం, నేషనల్ డ్యామ్ అథారిటీ కూడా సూచనలు పట్టించు కోకుండా, శాస్త్రియత లేకుండా నిర్మించారన్నారు. లీకేజి లీకేజ్ కాదని చెప్పగలరా? నిబంధనలు ఉల్లాంఘించి నిర్మాణం చేసింది నిజం కాదా? నీళ్ల ను ఆంధ్రప్రదేశ్ కూ ఇచ్చింది నిజం కాదా? బొందల గడ్డ అని కెసిఆర్ అన్నారు,మరి మీరెందుకు వెళ్తున్నారు ప్రజలకు చెప్పాలన్నారు. ఎవరిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పదేళ్ల లో కెసిఆర్ ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదో స్పష్టత ఇవ్వాలి. పార్లమెంట్ ఎన్నికల ల్లో ఉనికి కోల్పోతున్నామని భయంతో మేడిగడ్డ కార్యక్రమం పెట్టుకున్నారు. బి ఆర్ ఎస్ అధికారం లో ఉన్నప్పుడు మెడిగడ్డ కుంగిన విషయం తెలిసినా బయటకు రాకుండా చేశారు.

# మేడిగడ్డ పాపం బిఆర్ఎస్‌దే

● కెసిఆర్, హరీష్‌లు మేడిగడ్డను కొల్లగొట్టారు
● తీవ్ర స్థాయిలో మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :కెసిఆర్, హరీష్ లు మేడిగడ్డ కు బొక్క కొట్టారని కాంగ్రెస్ పార్టీకి చెందిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు విమర్శించారు. దాన్ని చూడడానికి వెళ్తున్నారా కేటీఆర్ అంటూ నిలదీశారు. ఆయనకు అసలు మేడిగడ్డ తెలుసా? కెసిఆర్ మేడిగడ్డ ను బొందల గడ్డ అన్నారు,కమిషన్ల కోసం కాళేశ్వరం అంటూ మండిపడ్డారు. గురువారం అసెంబ్లీ కమిటీ హాల్ లో మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనుభవంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాళేశ్వరం విషయం లేవనెత్తినందుకు నాయిని నర్సింహా రెడ్డి కి టికెట్ కూడా ఇవ్వలేదు. మెడిగడ్డ కు పడ్డ బొర్రె ను వుడ్చడానికి పోతున్నారా? ఇదేమైనా ఇల్లా.. ఆగమేఘాల మీద మరమ్మత్తులు చేయడానికి? బీజేపీ తో లోపాయికరి ఒప్పందం పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికల్లో 2, 3 సీట్లు గెలవాలని చూస్తున్నారు. కానీ ఆది నెరవేరదు. కాంగ్రెస్ ను ఏం చేయలేరు. బొందల గడ్డ అని కెసిఆర్ నిజమే చెప్పారు. ఇక బి ఆర్ ఎస్ అంటే బొందల గడ్డ. పార్లమెంట్ ఎన్నికల తర్వాత తట్ట బుట్ట సర్దుకొని పోవాల్సి వస్తుంది. బి ఆర్ ఎస్ నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరు. ఇంకనైనా డ్రామా లు బంద్ చెయ్యండి. పోడు భూములకు పట్టాలు ఎక్కడ పోయినయ్. తెలంగాణ రైతంగం ఉసురు తగిలింది కెసిఆర్ కు. దరిద్రపు పాలనలో ఎవరికి ఉద్యోగాలు రాలేదు. విద్యాభివృద్ధికి రేవంత్ రెడ్డి డి ఎస్ సి ప్రకటించారు. నిర్వీర్యం అయిన అన్ని విభాగలాను కాంగ్రెస్ ప్రభుత్వం పునర్ నిర్మాణం చేసే పనిలో ఉంది. ఇకనైనా బోగస్ మాటలు ఆపేయాలిఅంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పేర్కొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ, నిజామాబాద్ సర్కిల్, నిజామాబాద్
'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 146/2023-24, తేది: 23-02-2024
1 RSI పని కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ కింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. టెండరుదారులు టెండర్ షెడ్యూల్‌లను 01.03.2024 నుండి సా॥5.00 గంటల నుండి ఇ-మార్కెట్ స్థలం అనగా https:/tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకో వచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 15.03.2024 లేదా అంతకు ముందు మ॥ 5.00 గం॥ల వరకు. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https:/tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, (ఆర్&బి) సర్కిల్, నిజామాబాద్
DIPR.RO.No.2863-DP/CL/Advt/1/2023-24, Dt : 29-02-2024



గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సరూర్ నగర్ సర్కిల్-5,
నిట్ నెం.27/EE5/S\rNR/GHMC/2023-24, తేది: 28-02-2024
పని పేరు: ఫెస్టివల్ వర్క్ సంఖ్య 1. అంచనా వ్యయం : 1.60 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం: 01-03-2024 ఉ॥ 11.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ కె శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్ - 5, GHMC, సెల్: 9989930602. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.eprocurement.telangana.gov.in/ వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్ - 5, GHMC
DIPR.RO.No.11089-PP/CL/Advt/1/2023-24 , Dt : 29-02-2024




రష్యా, ఉక్రెన్ యుద్ధం రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో ఏట ప్రవేశించింది. యుద్ధ నివారణకు దేశాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించటం లేదు. దానికి తోడు రెండు దేశాలు పట్టు విడువటం లేదు. అటు రష్యా కాని, ఇటు ఉక్రెన్ కాని తగ్గడం లేదు. పరస్పరం దాడి చేసుకుంటూనే ఉన్నాయి. కాని పౌరుల భద్రత ఏ దేశం ఆలోచించడం లేదు. శాంతిని కోరుకునే ఐక్యరాజ్య సమితి సైతం చేతులు ఎత్తేసింది. ఇక శాంతి ఎక్కడా?

మీ విమానాలు మేము కూల్చాం, మీ క్షిపణులు మేము కూల్చాం అని పరస్పర ప్రకటనలు రెండు దేశాలు గుప్పించుకుంటున్నాయి. రాజీ మార్గమేది కనపడటం లేదు. ఒక దశలో ఉక్రెన్, రష్యా స్వాధీనం చేసుకున్న మా ప్రాంతాలు మాకు ఇస్తే యుద్ధం ఆగుతుంది అంటే రష్యా, ఉక్రెన్ నాటో కూటమిలో లేను అనే భరోసా ఇస్తే యుద్ధం ఆపేస్తాం అని ప్రకటించాయి. కాని ఇవి ఏవి కుదిరేవి కాదు. ఇలా పొంతన లేని మాటలు ద్వారా రెండు దేశాలు ఉన్నాయి. ఉక్రెన్ కు అన్ని విధాలా సహాయం అందిస్తామని కెనడా, బ్రిటన్ మరియు అమెరికా ప్రకటించడంతో ఉక్రెన్ రెచ్చిపోతోంది. ఉక్రెన్ అమెరికా బలం చూసుకునే మిడిసి పడుతోంది. అమెరికా కూడా ఉక్రెన్ కు ఆర్థిక సహకారం అందిస్తూ

యుద్ధానికి పరోక్షముగా కారణమైంది. రష్యా, ఉక్రెన్ బల బలాలు సమీక్షిస్తే

## రష్యా, ఉక్రెన్ ఏమి సాధించాయి?

రష్యానే బలంగా కనిపిస్తోంది. ఉక్రెన్ కు పశ్చిమ దేశాలు సహాయ సహకారాలు లేకపోతే రష్యా దే పై చేయి అయి ఉండేది. అమెరికా ఎప్పుడైతే ఉక్రెన్ పక్షం నిలిచిందో జెలెన్ స్కి ఉబ్బిపోయాడు. అదే అమెరికా చేసిన తప్పిదం. లేకపోతే ఉక్రెన్ కొంచెం ప్రతిఘటించిన రష్యా అణచి వేసేది. తద్వారా రష్యా అధీనంలో ఉక్రెన్ ఉండేది. సమస్య ఇంత వరకు వచ్చేది కాదు. అంటే అమెరికా అండ పుష్కలం. దానికి తోడు జర్మనీ ఒక అడుగు ముందుకేసి ఉక్రెన్ కు సహాయం అందిస్తూనే ఉంటాం అని చెప్పడం గమనార్హం. ఇలా పలు దేశాలు ఉక్రెన్ కు సంగీభావం ప్రకటించారు. ఈ పోరులో గెలుపు ఉక్రెన్ దే అని పశ్చిమ దేశాలు చెప్పడంతో ఉక్రెన్ కు ఊతం లభించినట్లు అయింది. అందుకే రష్యా తన బలాన్ని పెంచుకుంటోంది, కొత్త, కొత్త మిసైళ్లను తయారుచేస్తోంది. అది చూసే కెనడా కొన్ని వస్తువుల ఎగుమతులను రష్యాకు పూర్తిగా నిషేధం విధించింది. ఎన్ని మిసైళ్లను రష్యా తయారుచేసిన దీటుగా ఎదుర్కొనే శక్తి ఉక్రెన్ కు ఉంది. ఆ దిశలోనే రష్యా నిఘా విమానం నేల మట్టం చేశాం అని ఉక్రెన్ ప్రకటించుకుంది. అయితే రష్యా కు బాలిస్టిక్ క్షిపణులను సరఫరా చేసేందుకు ఇరాన్ విముఖత చూపింది. మేము శాంతికి ప్రాముఖ్యం ఇస్తాం. యుద్ధంలో మా పాత్ర ఉండదు అని ఇరాన్ ప్రకటించింది. ఇది ఇలా ఉండగా ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి గుటేర స్ రష్యా ఐక్యరాజ్య సమితి చార్టర్, అంతర్జతీయ చట్టం అతిక్రమిస్తోంది అని తన ఆవేదన వెళ్ళగ్రక్కాడు. శాంతి కోసం రెండు దేశాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఏదో ఒక పరిష్కారం రెండు దేశాలు వెతకాలి.

లేకపోతే శిదిలం అయినా దేశాల కిందకు రష్యా, ఉక్రెన్ వస్తాయి. ఇది మానవాళికి అతి పెద్ద ముప్పు, అప్పుడు దేశాల పునర్నిర్మానం తలకు మించిన భారం అవుతుంది అని గుటేరస్ వేదనతో చెప్పడం గమనార్హం.

అటు రెండు దేశాలను ఒప్పించాలి అంటే మధ్య మార్గంగా భారత్ ముందుకు రావాలి. ఎందుకంటే భారత్ శాంతికాముక దేశం. భారత్ తీసుకు వచ్చే ఫార్ములా ను రష్యా, ఉక్రెన్ గౌరవించాలి. అప్పుడే యుద్ధం సమాప్తి కాగలదు. రష్యా ను ఒప్పించే బాధ్యత భారత్ తీసుకుంటుంది. ఉక్రెన్ ఒప్పించే బాధ్యత అమెరికా తీసుకోవాలి. ఇది పారదర్శికంగా జరగాలి. అమెరికా ముందుకు రాకపోతే భారత్ చొరవ తీసుకుని

రెండు దేశాలను ఒప్పించాలి. అప్పుడే ఈ యుద్ధం పరి సమాప్తి కాగలదు. లేకపోతే ఎన్ని సంవత్సరాలు అయినా ఇది తెగదు. నష్టపోయేది ప్రజలు, దేశాల ఆర్థిక స్థితి అగమ్యగొచరంగా తయారవుతుంది. ఇప్పటికే యుద్ధం ప్రారంభం అయి రెండేళ్లు పూర్తి అయి మూడవ సంవత్సరం లోకి అడుగు పెట్టింది. సయోధ్య దేశాల మధ్య లేకుంటే ఈ యుద్ధం దీర్ఘకాలం కొనసాగేటట్లు ఉంది. ఇప్పటికే రెండు దేశాలు చాలా వరకు నష్టపోయాయి. ఉక్రెన్ కు అమెరికా సహాయ సహకారాలు అందిస్తున్నంత వరకు ఈ యుద్ధం ఆగదు.

రష్యా, అమెరికా దేశాలు భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలు అది తెలిసి అయినా శాంతికి, దేశాల భద్రతకు రెండు ముందుకు రావాలి. రష్యా, అమెరికా కలవాలి అంటే భారత్ మార్గం సుగమం చేయాలి. దేశాల స్వాతంత్ర్యం, సమగ్రత, సార్వ బౌమాధికారం పరిఢ వించాలి అంటే యుద్ధం ఆగాలి. అప్పుడే ఐక్య రాజ్యాలు అనే మాటకు అర్థం ఉంటుంది. దేశాల ఐక్యతే మనకు కావాల్సింది. ఇంత యుద్ధం చేసి అటు రష్యా, ఇటు ఉక్రెన్ సాధించింది ఏమి లేదు. రెండు దేశాల పౌరుల అగ్రహావేశాలు తప్పా. యుద్ధం ఆగి శాంతి నెలకొనాలి అని కోరుకుందాం.

# రాజకీయ రచ్చ -తెలంగాణ సంస్కృతికి మచ్చ

సీహెచ్.రమణాచారి
౮9989863039

■ భాష, యాసపై నేతల సవారి ■ చైతన్యవంతమైన రాష్ట్రం లో గిదేమి తరీఖ
■ హుందాతనం కోల్పోతున్న నేతలు ■ రాజ్యాంగ స్ఫూర్తికి నాయకుల విఘాతం
■ నేతలు వాడుతున్న భాష చాలా అభ్యంతరకరం ■ వ్యక్తి దూషణ తారా స్థాయికి చేరిన వైనం




ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు వాడుతున్న భాష చాలా అభ్యంతరకరంగా, జుగుత్సాకరంగా కూడా ఉంటుంది. వ్యక్తి దూషణ తారా స్థాయికి చేరి మగాడివైతే అనే పద%శీ% వాడకంతో ఈ అంశం ప్రత్యేక చర్చనీయాశంగా మారింది. ప్రజలు గమనిస్తున్నారు అన్న ఇంగితం ఉన్నట్లు కానరావడం లేదు. ప్రజల మౌలిక సమస్యలను, సమగ్ర%శీ%గా చర్చించి పరిష్కారం చూపెందుకు ఇచ్చే సమయం కన్నా, ఒకరిలో మరొకరు తప్పులు వెతికేందుకు, పరస్పర నిందారోపణలకే పరిమితమై విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారు. సమస్యలను సమిష్టిగా చర్చించి పరిష్కరించు కోవాలనే కనీస ఆలోచన చేయడం లేదు. ఒకరిపై ఒకరు అభ్యంతరకర, అనుచిత పద బంధాలను ఉపయోగిస్తున్నారు. అందుకేనేమో పార్లమెంటరీ, అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ అనే రెండు పదాలు ఇటీ వల చర్చనీయాంశంగా ముందుకొచ్చాయి. పార్లమెంటు అసెంబ్లీ సమావేశాలలో ఎటువంటి భాష ఉపయోగించాలనే దానికోసమే ఈ పదాలు పుట్టుకొచ్చాయి. ఇవి ప్రత్యేకమైన భాషలు కానప్పటికినీ, చట్టసభలలో ప్రజా ప్రతినిధులు ఒకరినొకరు గౌరవాన్ని ఇచ్చిపుచ్చుకునే సభా సాంప్రదాయాలను గుర్తుకు తెచ్చేందుకు ఇవి వాడకంలోకి వచ్చాయి.

ప్రధానంగా తెలంగాణ పౌర సమాజం చాలా చైతన్యవంతమైనది. తెలంగాణ ప్రజలు అసమాన త్యాగాలతో, పోరాటపటిమతో, ఉద్యమస్ఫూర్తితో, పోరాడి సాధించారు. నిజాం నిరంకుశత్వాన్ని ఎండగట్టారు. పెత్తందారి, దోపిడీ స్వభావంగా మారిన పాలకుల నుండి విడిపించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారు. సంస్కృతి సంప్రదాయాలు, యాస భాషల వెక్కిరింపు తెలంగాణ ప్రజల మనసు నొప్పించాయి. వనరుల దోపిడీకి వ్యతిరేకంగా స్వపరిపాలన కోసం, దేశంలోని రాజకీయ పార్టీలను ఒప్పించి, తెలంగాణలోని రాజకీయ పార్టీని, ప్రజలందరిని ఒక్కతాటిపై నిలిపి ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చుకున్నారు. దక్షిణాదిలోనే రెండు పెద్ద నదులు గోదావరి, కృష్ణ ప్రవహించే ప్రాంతం తెలంగాణ. అపారమైన ఖనిజ సంపద, అటవీ సంపద ఉన్న రాష్ట్రం. నీళ్లు, నియామకాలు జరపాలనే ప్రాతిపదికతోనే మడమతిప్పని ఉద్యమ చైతన్యంతో సాగించిన సమాహారమే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం. ఒక్క మాటలో చెప్పాలంటే అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ. ఇది గుర్తు ఎరిగి నడుచుకోవడం పాలకుల కర్తవ్యంకావాలి. పునర్నిర్మానంపై దృష్టి సారించకుండా ఒకరి మీద మరొకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ప్రజలను ఒట్టి అమాయకులుగా భావించి, హుందాతనం ప్రదర్శించకుండా సోయిలేకుండా మాట్లాడుతున్నారు.

గెలుపు వినమ్రతను, విజ్ఞతను పెంచాలి. అహంభావాన్ని ప్రదర్శించేవిగా ఉండకూడదు. అధికారం తాత్కాలికం, అశాశ్వతం. పార్లమెంటు అసెంబ్లీ వంటి చట్ట సభలలో, బహిరంగ సభలలో భాషను అదుపులో ఉంచుకొని పొదుపుగా మాట్లాడాలి. అగౌరవాన్ని కలిగించే విధంగా సభ్యులతో ప్రవర్తించరాదు. మెజారిటీ బలం ఉందని, మాటలు అదుపు తప్పితే, ప్రజలు బుద్ధి జీవులు వెయ్యి కళ్లతో గమనిస్తుంటారని మరువ రాదు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికార పగ్గాలు చేపడతారు అలాంటప్పుడు వారి ప్రవర్తన ఆదర్శంగా ఉండాలి. రాగద్వేషాలకతీతంగా ప్రజలందరిని చూడగలగాలి. చట్టబద్ధమైన పరిపాలన సాగించాలి. ఎన్నికల సమయంలో తప్ప, గెలిచిన తరువాత ప్రజలందరికీ నాయకుడనని గుర్తుంచుకొని మసలు కోవాలి. హుందాగా, పెద్దరికంతో మెలగాలి. నాయకుడు మొదటగా తాను ప్రజలకు సేవకుడని గుర్తుంచుకోవాలి. అడ్డగోలు పెత్తనం చేయరాదు. అంతఃకరణ శుద్ధితో ప్రవర్తించాలి. ప్రతిదీ చట్టానికి లోబడి, రాజ్యాంగం మీద గౌరవంతో నడుచుకోవాలి. ప్రజా బాహుల్యాలలో వాడే భాష, హావ-భావ ప్రదర్శన అందరూ పరిశీలిస్తారననే ఇంగిత జ్ఞానం ఉండాలి. సభ్య సమాజం ఏవగించుకునే పదాలను ఉపయోగించకూడదు.

అధికారం ఎవరికి శాశ్వతం కాదు. ప్రజలు నమ్మకంతో ఇచ్చినా అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలి. సభలు సమావేశాలలో వాడే భాష మరింత ఆకర్షణీయంగా ఉండాలి. ప్రధానంగా చట్ట సభలలో (అసెంబ్లీ, పార్లమెంటు) ప్రజా ప్రతినిధులు జరిపే చర్చలను ప్రజలంతా మేధావులు మీడియా ప్రతినిధులు పరిశీలిస్తుంటారు. ప్రజోపయోగమైనటువంటి, ప్రజామోదమైన సమస్యల పైన సమూలంగా, సమగ్రంగా చర్చించి ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవాలి. భవిష్యత్ తరాలకు, నాయకత్వం ఎలా ఉండాలో తెలియజెప్పేలా చర్చలు చేయాలి. పరస్పర నిందారోపణలతో కాలాపహరణం చేయడమంటే, ప్రజాధనం వృధా చేయడమే. నువ్వు చేసావు కాబట్టి నేను చేస్తున్నా అనేది వితండ వాదన. ప్రతిపక్షంలో ఉన్నప్పు డు మనం మనం వేటినైతే సమస్యలుగా భావించామో, అధికారంలోకి వచ్చాక వాటిని తిరిగి రాకుండా చూసుకోవాలి. భలే గుందిరా మన అసెంబ్లీ ఆటోడు ఇటు కుసుండు, ఇటోడు అటుకుసుండు వీని నోట వాని మాట, వాని నోట వీని మాట ప్రజలందరి నోట మట్టి గడ్డల మూట అనే గద్దర్ పాట సారాంశం పునరావృతం కారాదు.

# హారిజాంటల్ రిజర్వేషన్ అమలులో సరికొత్త వివాదాలు

■ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 77ను తెచ్చింది ■ తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 35 మరియు 3 లను విడుదల చేసింది ■ సర్వీస్ సబార్డినేట్ రూల్స్ ని విభేదిస్తున్న ప్రభుత్వాల ఆదేశాలు ■ కోర్టు ఇచ్చిన తీర్పులకే సరికొత్త నిర్వచనాలనిస్తున్న సర్కారు అధినేతలు ■ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను హారిజాంటల్‌గా అమలు పరచాలని డిమాండ్




భాస్కర్ యలకంటి
8919464488

రాజేష్ కుమార్ దారియా వర్సెస్ రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తెలంగాణలో మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ను అమలు చేస్తున్నామని టీఎస్పీఎస్సీ మరియు గురుకుల బోర్డులు ఇటీవల ప్రకటించాయి. దానికి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 35 మరియు 3 లను విడుదల చేసింది. అందులో కేవలం మహిళలకు మాత్రమే హారిజాంటల్ రిజర్వేషన్లు వర్తింప చేస్తామని పేర్కొన్నది. ఇదిలా ఉండగా హారిజాంటల్ తీర్పుగా భావించే రాజేష్ కుమార్ దారియ కేసును ఆధారం చేసుకుని ఆ తర్వాత వచ్చిన మరికొన్ని కేసులలో వచ్చిన తీర్పులను క్రోడీకరించి సర్వీస్ సబార్డినేట్ రూల్స్ 22,22ఎ లను సవరిస్తూ గత అక్టోబర్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 77ను తీసుకువచ్చింది. దాని ద్వారా మహిళలకే కాకుండా దివ్యాంగులు,ఎక్స్ సర్వీస్ మెన్,స్పోర్ట్స్ మెన్‌లకు కూడా హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేస్తున్నారు.

అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో తీసుకు వచ్చిన సర్వీస్ సబార్డినేట్ రూల్స్ నే రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా అటు ఆంధ్రప్రదేశ్ లోనూ, ఇటు తెలంగాణలోనూ అమలు చేయబడుతున్నాయి. ఇప్పుడు ఇరు రాష్ట్రాలు ఆ రూల్స్ ను సవరణ చేసిన తర్వాత హారిజాంటల్ రిజర్వేష న్ ను అమలు చేసే విషయంలో తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విడుదల చేసిన జీవోలతో విభేదిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వము మహిళలకు మాత్రమే హారిజాంటల్ రిజర్వేషన్‌ను వర్తింప చేస్తామని తెలుపుతుండగా, ఆంధ్రప్రదేశ్ లో మాత్రం మహిళలతోపాటు మిగతా కొన్ని వర్గాలకు కూడా హారిజాంటల్ రిజర్వేషన్లు వర్తింపజేస్తున్నారు. దీంతో హారిజాంటల్ రిజర్వేషన్ అమలు విషయంలో విభిన్నత చోటు చేసుకోవడంతో సరికొత్త వివాదం తెరపైకి వచ్చినట్లయింది.

ఇదిలా ఉండగా కొందరు రాజకీయ ప్రయోజనాల కొరకు హారిజాంటల్ రిజర్వేషన్ కు వక్ర భాష్యం పలుకుతున్నారు. కోర్టు ఇచ్చిన తీర్పులకే సరికొత్త నిర్వచనాలను ఇస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అబ్కారి శాఖ,వైద్య ఆరోగ్యశాఖలోనూ మహిళలను హారిజాంటల్ విధానంలోనే భర్తీ చేశారు. అంతేకాకుండా పోలీస్ రిక్రూట్మెంట్ లోనూ ఎప్పటి నుండో మహిళలకు హారిజాంటల్ విధానాన్నే పాటిస్తున్నారు. కోర్టు తీర్పు మేరకు టీఎస్పీఎస్సీ,గురుకుల బోర్డులు మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ను అమలు చేస్తామని ప్రకటించిన వెంటనే ఓ బిఆర్ఎస్ మహిళానేత మహిళలకు వర్టికల్ రిజర్వేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేయడం శోచనీయమని పలువురు న్యాయ నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సామాజిక వివక్షత,తరతరాలుగా అణచివేతకు గురై సామాజికంగా వెనుకబడ్డ వర్గాలకు ఉద్దేశించిన రిజర్వేషన్లను ఆర్టికల్ 15(4), 16(4) ల ప్రకారం వర్టికల్(నిలువు)గా అమలు చేస్తుండగా, సరైన ప్రాతినిధ్యం లేదనే ఉద్దేశంతో రూపొందించబడ్డ ప్రత్యేక రిజర్వేషన్లను హారిజాంటల్(సమాంతరం)గా అమలు చేస్తున్నారు. అంటే ఇంతవరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలకు మాత్రమే నిలువు రిజర్వేషన్లను వర్తింపజేస్తుండగా మహిళలు,దివ్యాంగులు,ఎక్స్ సర్వీస్మెన్,స్పోర్ట్స్ కోటాలకు సమాంతర రిజర్వేషన్లను వర్తింపచేస్తున్నారు.

అయితే ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాలకు ఈడబ్ల్యూఎస్ పేరిట కేంద్ర ప్రభుత్వం కొత్త రిజర్వేషన్లకు తెరలేపింది. దీనిపై పలు కేసులు నమోదు కాగా సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనల తర్వాత ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను సమర్థిస్తూ ధర్మాసనం తీర్పునిచ్చింది. రిజర్వేషన్ల మైలురాయిగా పిలువబడే ఇంద్ర సాహ్నీ కేసులో రిజర్వేషన్లు 50% దాటకూడదని తీర్పు ఉంది. సామాజిక వివక్షతకు నోచుకోనప్పటికీ అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లేదని భావించి వారికి మాత్రమే ఈ రిజర్వేషన్లను వర్తింపజేస్తుండడం వల్ల వీటిని ప్రత్యేక రిజర్వేషన్లుగా పరిగణించాలని కొందరు వాదిస్తున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ను హారిజాంటల్ గా అమలు పరచాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు అగ్రవర్ణాల్లోని పేదల శాతాన్ని లెక్కించకుండా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వాటాను పేర్కొనడాన్ని తప్పుపడుతూ మరికొందరు కోర్టు మెట్లు ఎక్కడానికి సిద్ధమవుతున్నారు.

రాజేష్ కుమార్ దారియా కేసులో ఇచ్చిన తీర్పు మేరకు మహిళలతో పాటు దివ్యాంగులు,స్పోర్ట్స్ మెన్,ఎక్స్ సర్వీస్మెన్ కోటాలను కూడా సమాంతరంగా భర్తీ చేయడంతో పాటు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అనేది సామాజిక రిజర్వేషనా? ప్రత్యేక రిజర్వేషనా? అనే విషయాన్ని తేల్చుటకు కోర్టులు ప్రత్యేక చొరవ తీసుకొని వేగవంతంగా లోతైన విచారణ జరపవలసిన ఆవశ్యకత ఉన్నదని పలువురు సామాజిక వేత్తలు,న్యాయ నిపుణులు కోరుతున్నారు.

# విదేశీ వర్సిటీ చదువులకు పోటెత్తుతున్న భారతీయ మహిళలు

■ గ్రామీణ యువతులు కూడా విదేశీ చదువులపై మోజు ■ విదేశీ చదువుల్లో లింగ సమానత్వానికి రుజువు
■ విదేశీ చదువులకు పెరిగిన స్కాలర్‌షిప్‌లు, బ్యాంకు లోన్ సౌకర్యాలు ■ ఆకర్షణీయ ఉద్యోగాలకు మహిళల్నే ఎంపిక చేస్తున్న కార్పొరేట్ సంస్థలు ■ మగవారికన్నా మిన్నగా భారీగా జీత భత్యాలు అందుకుంటున్న అతివలు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

గతంలో శాస్త్రసాంకేతిక రంగానికి చెందిన యువకులు మాత్రమే విదేశీ చదువులకు ప్రయత్నించగా నేడు యువతులు కూడా మేమేం తక్కువ కాదని రుజువు చేస్తూ ఉన్నత చదువుల కోసం విదేశాలకు పయనం కావడం శుభపరిణామం అని విశ్లేషకులు వివరిస్తున్నారు. విదేశీ చదువులకు వెళ్లే యువతులు 2020లో 21 శాతం ఉండగా, నేడు అది దాదాపు 49 శాతానికి పెరగడంలో ఈ రంగంలోనైనా లింగ సమానత్వం సాధించినట్లుగా అర్థం చేసుకోవాలి. సైన్స్, టెక్నాలజీ, ఇంగ్లీష్, మ్యాథమాటిక్స్ (ఎస్‌టిఈఎం – స్టెమ్) రంగాల్లో పట్టు సాధించిన భారతీయ యువతులు, యువకులతో సమానంగా ఉన్నత చదువుల కోసం విదేశాలకు క్యూ కడుతున్నారని, ఈ అంశంలో లింగ అసమానతలు తగ్గుతున్నాయని తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. విదేశీ చదువులకు స్కాలర్‌షిప్‌లు, బ్యాంకు లోన్ సౌకర్యాలు పెరగడంతో మన శాస్త్రసాంకేతిక రంగానికి (ముఖ్యంగా ఇంజనీరింగ్ డిగ్రీ పొందిన) చెందిన అమ్మాయిలు విదేశీ చదువులకు మొగ్గుచూపుతున్నట్లు విదితం అవుతున్నది. జనవరి 2020లో దాదాపు 85,256 మంది యువత విదేశీ చదువులకు వెళ్ళగా, జనవరి 2023లో ఆ సంఖ్య 1.5 మిలియన్లకు చేరినట్లు విదేశాంగశాఖ వివరాలు వెల్లడిస్తున్నాయి.

గతంలో పట్టణ ప్రాంత ధనిక కుటుంబాలకు చెందిన యువతులు మాత్రమే విదేశీ చదువులకు విదేశాలకు విమానయానం చేయడానికి ముందడుగు వేసే వారు. నేడు సాధారణ గ్రామీణ, దిగువ మధ్య తరగతి అమ్మాయిలు కూడా స్కాలర్‌షిప్‌లు లేదా బ్యాంకు లోన్‌ల సహాయంతో ఉన్నత చదువుల నిమిత్తం యూఎస్, కెనడా, యూఏఈ, సౌథీ, యూకె, ఆస్ట్రేలియా, యూరోప్ దేశాలకు ఎగిరి పోవడం గమనించబడింది. మహిళా విద్యావేత్తలను ఉద్యోగాలకు ఎంపిక చేయడంలో కార్పొరేట్ కూడా ప్రోత్సహించడంతో ఉన్నత చదువుల అనంతరం ఆకర్షణీయ ఉద్యోగాలకు ఎంపిక చేయడంతో విదేశాలకు పయనించే అమ్మాయిల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. విదేశీ చదువుల పట్ల పూర్తి అవగాహన, విదేశీ యూనివర్సిటీల్లో ప్రవేశాలు సులభంగా దొరకడం, యువతులు త్వరగా విదేశీ వాతావరణానికి అలవాటు పడడం, అన్ని వర్గాల సహచరులతో తేలికగా కలిసి పోవడం, అర్హత కలిగిన యువతులకు విదేశీ యూనివర్సిటీలు స్కాలర్‌షిప్‌లను అందించడం, బ్యాంకులు అమ్మాయిలకు సులభంగా లోన్ సౌకర్యాలను కల్పించడం, డిజిటల్ యువతులు గ్లోబల్ వాతావరణానికి త్వరగా సర్దుబాటు కావడం, నేటి అమ్మాయిల్లో ఆత్మవిశ్వాసం/ధైర్యం పెరగడం లాంటి కారణాలతో భారతీయ యువతులు విదేశీ చదువులకు బారులు తీరడం గమనిస్తున్నాం.

మెట్రో నగరాల నుంచి మండల స్థాయి చిన్న పట్టణాల వరకు అన్ని ప్రాంతాల నుంచి శాస్త్రసాంకేతిక రంగ యువతులు అంతర్జాతీయ స్థాయి ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్లడానికి ఉత్సాహం చూపడం సంతోషదాయకం. 2021లో 20 - 30 శాతం మంది అమ్మాయిలు విదేశీ చదువులకు ముందుకు వచ్చే వారని, 2024 వరకు ఆ సంఖ్య 40 – 45 శాతం పెరగడం గమనించారు. 2021లో 25 – 30 శాతం మంది అమ్మాయిలు బ్యాంకు రుణాలను పొందగా, 2024లో ఆ సంఖ్య 35 – 45 శాతానికి చేరుకోవడంతో యువకులతో సమానంగా యువతులు కూడా విదేశీ చదువులకు వెళ్లడం జరుగుతోంది. 2022 సెప్టెంబర్‌లో 31 శాతం మంది యువతులు బ్యాంకు లోన్‌లు పొందగా, 2023 సెప్టెంబర్‌లో వారి సంఖ్య 40 శాతం వరకు పెరగడం గమనించారు. డిసెంబర్ 2023లో దాదాపు 45 శాతం మంది చిన్న పట్టణాలకు చెందిన యువతులు లోన్లను పొందడం జరిగింది.

మగ మహారాజులకే స్వంతం అనుకున్న విదేశీ యూనివర్సిటీ చదువులకు నేడు దాదాపు 45 శాతం మంది అమ్మాయిలు విమానయానం చేసి ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో చదువులను పూర్తి చేస్తూ ఆకర్షణీయ ఉద్యోగాలను పొందడంతో క్రమంగా లింగ సమానత్వ సాధన స్వప్నం సాకారం కావడం హర్షదాయకం. విద్యార్హతలు, నైపుణ్యం కలిగిన యువతులు ఉన్నత చదువులకు స్వదేశీ, విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్లకు/ఉద్యోగ సాధనకు మరింత చొరవ చూపాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

సృష్టిలో సగం అయిన స్త్రీ జాతి అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా అవకాశాలను చేజిక్కించుకోవాలని, త్వరలో లింగ సమానత్వ సాధన జరగాలని కోరుకుందాం, అమ్మాయిలనా

# పతంజలికి సుప్రీంకోర్టు అక్షింతలు

ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించింది అన్నకారణముతో యొగా రాం దేవ్ బాబాకు , దాని ఎండి బాలకృష్ణకు మొన్న సుప్రీంకోర్టు తదుపరి ఆదేశాలువచ్చేంతవరకు పతాంజలి వారి ఉత్పత్తులకుసంభందించి ప్రకటనలను నిలిపివెయ్యాలని అక్షింతలు వేయ్య డాన్ని అబినందించాలి. ఎవరయినా శాస్త్రీయవైద్యాన్ని ప్రమోట్ చెయ్యాలి. గతంలో అనందయ్య వంటకం కూడా కరోనా నివారణకు మందు అన్నప్రచారంతో కొంతమంది ప్రజాప్రతినిధులుకూడా , తమ పలుకుబడి పెంచుకునేందుకు కేజీలు కేజీలు పొట్లాలు కట్టుకుని పంచటం జరిగింది . దానికి ప్రభుత్వ ఆరోగ్యశాఖ అనుమతులు లెవు .ఆదికేవలం నాటు వైద్యమే . కరోనాకు సంభందించి వేస్తున్న వాక్సిన్ కు వ్యతిరేకంగా పతంజలి తప్పుడు ప్రచారం చేస్తున్నాడని %×హీూ% గతంలో సుప్రీంకోర్టుకు వెళ్ళగా కోర్టు , ఆధారంలేకుండా నిరాధారమైన ప్రకటనలు ఇవ్వకుడదని పతంజలి సంస్థను సుప్రీం అదేశించింది.

అంతేకాదు గతంలో పతంజలి సంస్తతయారుచేసే వస్తువులు నాసిరకమని నేపాల్ ప్రభుత్వము నిషేదించింది. కొన్ని సంస్థలుకూడా పతంజలి వస్తువులపై నిషేధం విధించాయి. ఇలాంటి పతంజలికి కేంద్రప్రభుత్వం యొక్క అండదండలు ఉండటం విచారకరం. ఒక్క పతంజలికేకాదు కేంద్రప్రభుత్వ అండదండలు ....2017 లో యమునానదిని 20 లక్షలమందితో జాతరజరిగింది. యమునానది లొని జలసంపదను , వృక్షసంపదను సర్వనాశనం చేసి న కారణముగా రవిశంకర్ కు పర్యావరణ పరిరక్షణ సంస్థ వందకోట్ల జరిమాణా విధించింది . ఇంతవరకు రవిశంకర్ జరిమానాచెల్లించలేదు. చెల్లించనందుకు రవిశంకరః ను అరెస్టు చెయ్యలేదు. ఈజాతరను ప్రారంభం చేసింది సాక్షాత్తు ప్రదాని మోడీనే !! అంతేకాదు వివాదాస్పద బాబా అయిన సద్గురు బాబా కోయంబత్తూరు దగ్గర ఆశ్రమాన్నికూడా ప్రారంభ మేళా పేరుతొ జరిగిన జాతరలో 112 అడుగుల శివుని విగ్రహాన్ని అవిష్కరణ చేసిందికూడా మన ప్రదాని మోదీనే వివాదాల బాబాలకు కేంద్రబిందువుగా కేంద్ర ప్రభుత్వం ఉండటం విచారకరం.

నార్నెవెంకటసుబ్బయ్య . 9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ కౌంటర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాళేశ్వరంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా బీఆర్ఎస్ చేపట్టిన మేడిగడ్డ పర్యటనకు కౌంటర్‌గా కాంగ్రెస్ మరో పర్యటనకు సిద్ధమైంది. పాలమూరు – రంగారెడ్డి పర్యటనకు కాంగ్రెస్ పిలువునిచ్చింది. నేడు (శుక్రవారం) పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటనకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు పిలువునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డిని విస్మరించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఛలో పాలమూరు రంగారెడ్డి పర్యటనకు హస్తం నేతలు పిలువునిచ్చారు.

**బీఆర్ఎస్ చలో మేడిగడ్డ**

మరోవైపు నేడు ఛలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పిలువునిచ్చిన విషయం తెలిసిందే. నేటి ఉదయం 8 గంటలకు తెలంగాణ భవన్ నుంచి బీఆర్ఎస్ నేతలు బయలుదేరనున్నారు. మేడిగడ్డ విజిట్ చేసే బృందంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు ఉన్నారు. ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు పయనంకానున్నారు. మధ్యాహ్నం భూపాల పల్లిలో లంచ్ చేయనున్నారు. సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. రిటైర్డ్ ఇంజినీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం విఫల ప్రాజెక్టుగా చూపే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజ్ మాత్రమే కాదని గులాబీ పార్టీ చెబుతోంది. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు చెప్పడానికే చలో మేడిగడ్డ అని నేతలు అంటున్నారు. కుంగిన బ్యారేజ్‌కు మరమత్తులు చేసి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తున్నారు. చలో మేడిగడ్డకు ఆటంకాలు లేకుండా బీఆర్ఎస్ జాగ్రత్త చర్యలు చేపట్టింది. ముందే మేడిగడ్డ టూర్ షెడ్యూల్, రూట్ మ్యాప్‌ను డీజీపీకి నేతలు అందజేశారు.

# ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

- ఫిరాయింపుల నిరోధక చట్టం నిబంధనలను ఉల్లంఘించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- బీజేపీకి అనుకూలంగా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఓటు వేశారని ఆరోపణలు
- పార్టీ జారీ చేసిన విప్‌ను ధిక్కరించినట్లు సభా వ్యవహారాల మంత్రి ఫిర్యాదు
- సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు రాజీనామా చేసినట్టు వదంతులు



హిమాచల్ ప్రదేశ్ .. హిమాచల్ ప్రదేశ్ లో రాజకీయం కొత్త మలుపులు తిరుగుతోంది. రెబల్ ఎమ్మెల్యేలపై వేటు పడింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేలపై స్పీకర్ కుల్దీప్ సింగ్ పఠానియా అనర్హత వేటు వేశారు. కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేసిన ఆరుగురు ఎమ్మెల్యేలు ఫిరాయింపుల నిరోధక చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించారని తక్షణమే వారిపై అనర్హత వేటు వేస్తున్నానని స్పీకర్ ప్రకటించారు. మరోవైపు హిమాచల్ సీఎం సుఖ్వీందర్ సుఖు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులతోనూ సమావేశమయ్యారు. హిమాచల్ ప్రదేశ్ లో ఫిబ్రవరి 27న రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. పోలింగ్ సమయంలో బీజేపీకి అనుకూలంగా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఓటు వేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే వారిపై స్పీకర్ అనర్హత వేటు వేశారు. అనర్హత వేటు పడినవారిలో ధర్మశాల ఎమ్మెల్యే సుధీర్ శర్మ, సుజన్పూర్ ఎమ్మెల్యే రాజిందర్ రాణా, బర్సార్ ఎమ్మెల్యే ఇందర్ దత్ లఖన్ పాల్, లాహౌల్-స్పితి ఎమ్మెల్యే రవి ఠాకూర్, గాగ్రెట్ ఎమ్మెల్యే చైతన్య శర్మ , కుట్లేహర్ ఎమ్మెల్యే దేవిందర్ భుట్టో ఉన్నారు. కాంగ్రెస్కు చెందిన ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు పార్టీ జారీ చేసిన విప్పు ధిక్కరించినట్లు సభ వ్యవహారాల మంత్రి హర్షవర్ధన్ చౌహాన్ దాఖలు చేసిన పిటిషన్లో వెల్లడైందని స్పీకర్ చెప్పారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద మంత్రి హర్షవర్ధన్ చౌహాన్ అనర్హత పిటిషన్ను దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ సుస్థిరతను సవాల్ చేస్తూ ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీతో కలిసిపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గందరగోళాన్ని సృష్టించారని పేర్కొన్నారు. 68 మంది సభ్యులతో కూడిన హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. పార్టీ పూర్తి మెజారిటీ ఉంది. బీజేపీకి 25 మంది సభ్యుల బలం ఉంది. అలాగే ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతు కాషాయ పార్టీకి ఉంది. దీంతో హిమాచల్ ప్రదేశ్ లో బీజేపీకి 28 మంది సభ్యుల మద్దతు మాత్రమే ఉంది. ఈ నాటకీయ పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీ దుష్ప్రవర్తన, గందరగోళానికి కారణమైనందుకు 15 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ను దారితీసింది. సస్పెండ్ అయిన వారిలో ప్రతిపక్ష నాయకుడు జై రామ్ ఠాకూర్, ఇతర కీలక బీజేపీ సభ్యులు ఉన్నారు. మొత్తంమీద హిమాచల్ ప్రదేశ్ లో రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. మంగళవారం సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు రాజీనామా చేశారంటూ వార్తలు వచ్చాయి. అదే సమయంలో రెబల్ ఎమ్మెల్యేలో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అంతకు సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖుపైనా రెబల్ ఎమ్మెల్యే విమర్శలు చేశారు. ఓ మంత్రి రాజీనామా చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలో పడింది. హిమాచల్ ప్రదేశ్ లో జరుగుతున్న పరిమాణాలపై కాంగ్రెస్ హైకమాండ్ అప్రమత్తమైంది. కీలక నేతలను ఆ రాష్ట్రానికి పంపింది. రెబల్ నేతలను దారికి తెచ్చే ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రయత్నాలు విఫలయ్యాయి. ఈ క్రమంలో ఆరుగురు కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలపై స్పీకర్ కుల్దీప్ సింగ్ పఠానియా అనర్హత వేటు వేసి సంచలన నిర్ణయం తీసుకున్నారు.

# సూర్యఘర్‌కు కేబినెట్ ఓకే

- సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు రూ.78వేల వరకు సబ్సిడీ..
- కోటి ఇళ్లకు ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు
- కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటు
- వెబ్‌సైట్‌లో గృహ వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరణ
- కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడి



ఢిల్లీ: సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్యులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా కేంద్రం సరికొత్త పథకం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దాని అమలు దిశగా మరో ముందడుగు పడింది. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కు కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. ఈ పథకంతో కోటి ఇళ్లకు ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించనుంది. రూ.75,021 కోట్లతో రూఫ్టాప్ సోలార్ స్కీమ్ కు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. 2025 నాటికి అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై రూఫ్టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు వెబ్సైట్లో గృహ వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ ఈ పథకాన్ని తీసుకురానున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. తరువాత బడ్జెట్లోనూ దీనికి కేటాయింపులు చేయగా.. ఫిబ్రవరి 13న ప్రధాని ఈ స్కీమ్ను ప్రారంభించారు. ఈ పథకంలో దరఖాస్తు చేసుకున్నవారు ఒక కిలోవాట్ సోలార్ ప్యానళ్లకు రూ.30వేల వరకు సబ్సిడీ పొందొచ్చు. మిగిలినది బ్యాంకు రుణం కల్పిస్తారు. రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు అంతకంటే ఎక్కువ కిలోవాట్లకు రూ.78వేలు రాయితీగా ఇస్తారు.

# ప్రభుత్వ ఉద్యోగాలకు ఇద్దరు పిల్లల నిబంధన సబబే



- రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీం
- గతంలో కొన్ని రాష్ట్రాల్లో పంచాయతీ ఎన్నికల కోసం ఇదే తరహా నిబంధన
- ఇది కుటుంబ నియంత్రణను ప్రోత్సహించే లక్ష్యంతో విధించినది
- జూన్ 1, 2002 తర్వాత ఎక్కువ మంది సంతానం ఉంటే వారు అనర్హులు

ఢిల్లీ: రాజస్థాన్‌లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు. కొన్నేళ్ల నుంచి రాష్ట్రంలో ఈ నిబంధన అమల్లో ఉండగా.. తాజాగా సుప్రీంకోర్టు ( దీన్ని సమర్థించింది. ఇందులో ఎలాంటి వివక్ష గానీ, రాజ్యాంగ ఉల్లంఘన గానీ లేదని తెలిపింది. ఈమేరకు దీన్ని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాజస్థాన్కు చెందిన రామ్జీ లాల్ జాట్ గతంలో సైన్యంలో పనిచేసి 2017లో పదవీ విరమణ పొందారు. అనంతరం కానిస్టేబుల్ ఉద్యోగం కోసం 2018లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే, రామ్జీకి ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉండటంతో ఆయన దరఖాస్తును అధికారులు తిరస్కరించారు. దీనిపై ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆయన పిటిషన్ను 2022లో రాజస్థాన్ హైకోర్టు కొట్టివేసింది. ఇది విధానపరమైన నిర్ణయమని, ఇందులో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. దీంతో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఇద్దరు పిల్లల నిబంధనను సమర్థించింది. ఇందులో ఎలాంటి వివక్ష లేదు. కుటుంబ నియంత్రణను ప్రోత్సహించే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ నిబంధన రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదు. గతంలో కొన్ని రాష్ట్రాల్లో పంచాయతీ ఎన్నికల కోసం ఈ రూల్ తీసుకురాగా మేం దాన్ని ఆమోదించాం అని వెల్లడించింది. ఈ పిటిషన్ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. రాజస్థాన్ పోలీస్ సబ్ఆర్డినేట్ సర్వీస్ రూల్స్, 1989 ప్రకారం.. జూన్ 1, 2002 తర్వాత ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది సంతానం కలిగిన అభ్యర్థులు నియామకాలకు అనర్హులు. ఆ తర్వాత రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగాలన్నింటికీ ఈ ఇద్దరు పిల్లల నిబంధనను అమలుచేస్తూ రాజస్థాన్ వేరియస్ సర్వీస్ రూల్స్ చట్టానికి 2001లో సవరణలు చేశారు.

## కేసీఆర్‌కు కాంగ్రెస్ నేత వంశీచంద్ రెడ్డి బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకుడు వంశీచంద్ రెడ్డి గురువారం బహిరంగ లేఖ రాశారు. కృష్ణా జలాల విషయంలో తప్పు చేయలేదని చెప్పే ధైర్యం ఉంటే మహబూబ్ నగర్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలవాలని సవాల్ చేశారు. పాలమూరు జిల్లా ప్రజల కన్నీటి గాథలు అంతాఇంతా కాదన్నారు. రాజకీయ పునర్జన్మనిచ్చిన మహబూబ్ నగర్ ప్రజలను కేసీఆర్ నిలువునా మోసం చేశారని ఆరోపించారు. పాలమూరు అంటే కేసీఆర్‌కు నచ్చదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసి... కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయించిన నీటిని కేసీఆర్ ప్రభుత్వం వాడుకోలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ అసమర్థ పాలన వల్ల కృష్ణా నీటి వాటాలో మనకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పాలమూరు, మేడిగడ్డను బొందపెట్టిందన్నారు. మరోసారి ప్రజలను మోసం చేయడానికే బీఆర్ఎస్ నాయకులు మేడిగడ్డ పర్యటన అంటున్నారని ధ్వజమెత్తారు. నేడు సాయంత్రం పాలమూరులో బీఆర్ఎస్ బండారం బయటపెడతామని హెచ్చరించారు.

### ఏ ముఖం పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులు

# కాళేశ్వరం వెళ్తున్నారు..?

- కాళేశ్వరం ప్రాజెక్ట్ పగుళ్లు చూడడానికా
- కుంగిన పిల్లర్లు చూడడానికా
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన చిన్నారెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఏ ముఖం పెట్టుకుని బి ఆర్ ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ప్రశ్నించారు. గురువారం మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ గా డాక్టర్ జి చిన్నారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లే నైతిక హక్కు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులకు లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు ఎందుకు వెళ్తున్నారో బీ ఆర్ ఎస్ నాయకులు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పగుళ్లు చూడడానికా..? కుంగిన పిల్లర్లు చూడడానికా..? ధ్వంసమైన ప్రాజెక్టును చూడడానికా..? లేదా చేసిన తప్పులకు క్షమాపణ కొరడానికా..? ఏ విషయం బి.ఆర్.ఎస్ నాయకులు తేల్చి చెప్పాలని చిన్నారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను పొరక పెట్టి పూర్తిగా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఊడ్చివేసిందని చిన్నారెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం సమయంలో రూ 70,000 కోట్ల అప్పులు ఉండగా.. బి ఆర్ ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ అప్పులు పదింతలు పెరిగాయని, ప్రస్తుతం ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పుల పాలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని చిన్నారెడ్డి ఆరోపించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన పనుల పెండింగ్ బిల్స్ పూర్తి చేయాలంటే 40 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని, ఈ పాపం బీ ఆర్ ఎస్ ప్రభుత్వానిదే అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం అవినీతిమయమేనని, నీటి పారుదల ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ, దళిత బంధు వంటి ప్రతి కార్యక్రమంలో అవినీతి రాజ్యం ఏలిందని చిన్నారెడ్డి ఆరోపించారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వడం, ఉపాధి అవకాశాలు కల్పించడం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చిన్నారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం 75 రోజుల్లోనే 30,000 పైచిలుకు ఉద్యోగాల నియామకాలను పూర్తి చేసిందని, అతి త్వరలోనే మిగతా ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, డాక్టర్ వంశీచంద్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రకుమార్ యాదవ్, డాక్టర్ ఆదిత్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# బీజేపీ ఫస్ట్ లిస్ట్ రెడీ..!

- 100 మంది అభ్యర్థులతో తొలిజాబితా
- పలు రాష్ట్రాల కీలక నేతలతో అధిష్టానం చర్చలు
- జాతీయ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో జాబితా ఖరారు
- ప్రకటించేందుకు బీజేపీ సన్నాహాలు చేస్తున్న నడ్డా, అమిత్ షా

ఢిల్లీ : వచ్చే లోక్ సభ ఎన్నికల్లో టార్గెట్ 400ను ఛేధించాలన్న సంకల్పంతో ఉన్న బీజేపీ గెలుపు గుర్రాలకోసం కసరత్తు ప్రారంభించింది. కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ కన్నా ముందుగానే 100 మంది అభ్యర్థులతో తొలిజాబితా ప్రకటించేందుకు బీజేపీ సన్నాహాలు పూర్తి చేసింది. ఢిల్లీలో జరిగిన ఆ పార్టీ జాతీయ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఈ జాబితా ఖరారైంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోంమంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల కీలక నేతలతో చర్చలు జరిపి ఈ జాబితాను రూపొందించారు.

2024 పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి తొలివిడతగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్,చత్తీస్గఢ్, పశ్చిమ బెంగాల్, తెలంగాణ, ఉత్తరాఖండ్, త్రిపుర తదితర రాష్ట్రాల నేతలు బుధవారం పార్లమెంటరీ బోర్డు మీటింగ్కు హాజరై తమ నివేదికలు అందజేశారు. ఒక్కో లోక్సభ స్థానానికి ముగ్గురు అభ్యర్థుల పేర్లతో ఉన్న జాబితాలను పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు సమర్పించారు. ఈ జాబితాల ఆధారంగా 100మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్టు పార్టీ వర్గాలు వెల్ల. బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీతో ఈ వారంలో జరిగే సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీ తొలిజాబితాను ప్రకటించనున్నారు.

బీజేపీ తొలిజాబితా విడుదల కానున్న నేపథ్యంలో పలువురు సిట్టింగ్ ఎంపీలు, టికెట్ ఆశిస్తున్న నేతల్లో ఉత్కంఠ నెలకొంది. ఢిల్లీలో నిన్న జరిగిన బీజేపీ కేంద్రకమిటీ సమావేశంలో దాదాపు 14 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నేతలు పాల్గొన్నారు. అభ్యర్థుల పనితీరు, ప్రజాదరణ,గెలిచే అవకాశాలు, వ్యతిరేకాంశాలపై ఇప్పటికే నివేదికలు తెప్పించుకున్న అధిష్టానం ఫైనల్గా ఎవరివైపు మొగ్గుచూపుతుందనే విషయమై నేతల్లో ఆందోళన నెలకొంది. సిట్టింగ్ ఎంపీలలో ఎంతమందిపై ప్రజా వ్యతిరేకత ఉందనే విషయమై కూడా కేంద్రనాయకత్వం వద్ద నివేదికులు సిద్ధంగా ఉన్నాయి. పార్టీ బలహీనంగా ఉన్న 160 స్థానాలను గుర్తించిన హైకమాండ్ ఆయా ప్రాంతాల్లో దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. అక్కడ కూడా గెలిచే వ్యూహాలను విజయవంతంగా అమలు చేస్తే టార్గెట్ 400 చేరుకోవచ్చనే భావనలో బీజేపీ హైకమాండ్ ఉంది. తొలి జాబితా ఖరారుకు సంబంధించి అధ్యక్షుడు నడ్డా, అమిత్ షా, పార్టీ ప్రధాన కార్యదర్శి బీఎస్ సంతోష్లు పలు రాష్ట్రాల కోర్ కమిటీ సభ్యులతో పలు దఫాలుగా తర్జనభర్జనలు జరిపారు. మధ్యప్రదేశ్,రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ, గోవా, త్రిపుర, అరుణాచలప్రదేశ్, ఝార్ఖండ్, హర్యాణా, అండమాన్ నికోబార్ఐలాండ్స్, జమ్మూకశ్మీర్, అస్సోం, ఉత్తరాఖండ్, దాదర్ అండ్ నాగర్ హైవేలీ, డామన్ దయూ నేతలతో ఈ మేథో మథనం జరిగింది. ఢిల్లీ బీజేపీ అధినాయకత్వం ఏడు పార్లమెంటరీ స్థానాలకు సంబంధించి 25-30మంది అభ్యర్థుల పేర్లతో జాబితాను కేంద్ర కమిటీకి అందజేసింది. వీరిలో కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్, పట్టణాభివృాఎద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, దివంగత నాయకురాలు సుష్మస్వరాజ్ కుమార్తె బన్సూరితోపాటు సిట్టింగ్ ఎంపీ మీనాక్షి లేఖి ఉన్నట్టు సీనియర్ బీజేపీ నేత ఒకరు వెల్లడించారు. ఈస్ట్ ఢిల్లీ ఎంపీ గౌతమ్ గంభీర్, నార్త్ వెస్ట్ ఢిల్లీ ఎంపీ హన్ రాజ్ హన్స్ మినహా మిగిలిన ఐదుగురు సిట్టింగ్ ఎంపీలు రెండోసారి వారి నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# వెంటనే టెట్ నిర్వహించాలి

- 11వేలు కాదు 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
- విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన నిరుద్యోగులు
- మద్దతు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే టెట్ నిర్వహించి 25వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. గురువారం టీచర్ పోస్టులు వేయాలని వేలాదిమంది నిరుద్యోగులు విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడించారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన ముట్టడి కార్యక్రమానికి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ టెట్ వేస్తే విద్యాశాఖ అధికారులకు ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. టెట్ డీఎస్సీ నోటిఫికేషన్ ఒకేసారి వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమిటి అని ప్రశ్నించారు. గత టెట్ పరీక్షలో కేవలం 10 శాతం మంది మాత్రమే పాసయ్యారు. 90 శాతం మంది ఫెయిలయ్యారు. గత నోటిఫికేషన్ తర్వాత రెండు బ్యాచ్. పాసయ్యారు. అలాగే 90 శాతం మంది ఫెయిల్ అయినవారు ఉన్నారు. లేకలేక డీయస్సీ నోటిపికేషన్ వేస్తున్నారు. గత నోటిఫికేషన్ లో తక్కువ పోస్టులు యున్న కారణంగా చాలామందికి టెట్ రాయలేదు. గత టెట్ లో సిలబస్ మారినందున టెట్ లో అర్హత సాధించలేదు. చాలామంది టీచర్స్ కు ప్రమోషన్ పొందడం లేదు ఇప్పుడు టెట్ రాసి పాస్ అయితే ప్రమోషన్ అర్హత పొందుతారు. టెట్ వేయడం వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. పాసైన నిరుద్యోగులు టెట్ వెయ్యినందుకు తీవ్ర ఆగ్రహం అసంతృప్తితో ఉన్నారు. ఒక అవకాశం కోల్పోతామని నిరుద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు – టెట్ ఒకేసారి వేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది ఏమీలేదు. కావున వెంటనే టెట్ నోటిఫికేషన్ వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. నిరుద్యోగుల ఉద్దేశాలు ప్రసంగిస్తూ ప్రస్తుతం 11 వేల టీచర్ పోస్టుల భర్తీకే డీఎస్సీ ప్రకటించారు. కానీ కూడా నోటిఫికేషన్ విడుదల చేయాలి. టీచర్ పోస్టులు సంఖ్య విషయంలో అధికారులు ఆధారపడకుండా నిరుద్యోగుల సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు జరపాలని కోరారు. ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని ఖాళీలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తారు. ప్రభుత్వ పాఠశాలలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కమిటీ రిపోర్టులో పేర్కొంది. 24 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నవని ఉపాధ్యాయ సంఘాలు తెలుపుతున్నాయి. అలాగే 10వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్ల స్కూల్ టీచర్లకు అసిస్టెంట్ ప్రమోషన్లు ఇస్తే ఇంకో 10వేల పోస్టులు వస్తాయి. గత 10 సంవత్సరాల కాలం నుంచి దాదాపు 6వేలకు పైగా పాఠశాలలు మూసివేశారు. వీటిలోని టీచర్ పోస్టులు భర్తీ చేయాలి. 16 వేల విద్యా వాలంటీలను రెండు సంవత్సరాల క్రితం నియమించారు. ఇప్పుడు కూడా 22 వేల స్పెషల్ టీచర్లు నియమించడానికి ఆర్థిక శాఖ 5 నెలల క్రితం ఆమోదించింది. టీచర్ పోస్టులు ఖాళీగా లేకపోతే ఈ స్పెషల్ టీచర్లు ఎందుకు?వాస్తవంగా ఎన్ని ఖాళీలు యున్నవి లెక్కించాలని, గత 10 సంవత్సరాల కాలంలో ఎంత మంది రిటైర్ అయ్యారు? ఎంత మంది ప్రమోషన్లు పొందారు. ఇతర కారణాలతో ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయి. లెక్కించి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మేడిగడ్డ ఉపయోగం ఏమిటో చూపిస్తాం : కర్నె ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షకోట్ల రూపాయల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని.. ఎక్కడ అవినీతి జరిగిందో ఆధారాలు చూపించాలని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ ప్రాజెక్ట్ ఉపయోగం ఏంటో నేడు (శుక్రవారం) చూపిస్తామన్నారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా చేస్తామని మంత్రులు అంటున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నడిబొడ్డున కట్టిన సచివాలయం, అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చి వేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృాఎద్ధి యాత్రలు చేయాల్సింది పోయి తమకు పోటీగా యాత్రలు చేస్తున్నారని కర్నే ప్రభాకర్ విమర్శలు గుప్పించారు.

# తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అవినీతి అక్రమాలు తప్ప ప్రజాసంక్షేమం ఎక్కడా లేదని విమర్శ
- తెలంగాణ పసుపు ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతోందని వెల్లడి
- దేశ ముఖ చిత్రాన్ని మార్చే శక్తి బీజేపీకి మాత్రమే వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం కొమురం బీమ్ క్లస్టర్ విజయ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిన్న బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ పాలనలో అవినీతి అక్రమాలు తప్ప ప్రజా సంక్షేమం ఎక్కడా లేదని విమర్శించారు. ఇక్కడ సాగు అవుతోన్న పసువు ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతోందన్నారు. దేశంలో రూ.2 లక్షల కోట్లతో రోడ్లను ఎక్స్ప్రెస్ హైవేలుగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడితేనే వ్యాపార, వాణిజ్య రంగాలు పర్యాటకరంగ అభివృాఎద్ధికి దోహదపడతాయన్నారు. దేశ ముఖ చిత్రాన్ని మార్చే శక్తి బీజేపీకి మాత్రమే ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో అనేక గ్రామాలు అధ్వాన్నంగా తయారయ్యాయని మండిపడ్డారు. రోడ్లు, తాగు నీరు సౌకర్యాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులో లేక అనేక గ్రామాలు ఖాళీ అయ్యాయన్నారు. రోడ్ల నిర్మాణాల కోసం ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన అందుబాటులోకి తెచ్చామన్నారు. విమానాలకు ఇంధనం అందించే సామర్థ్యం మన రైతుల్లో ఉందని చెప్పారు. రైతులకు ఆర్థిక చేయూతనిచ్చి వారిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించి కార్మికులకు ఉపాధి కల్పిస్తాం

**చేనేత, టెక్స్టైల్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హామీ**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి కూరుకుపోయి పవర్లూమ్ పరిశ్రమ మూతపడడంతో కార్మికులకి ఉపాధి లేక రోడ్డున పడుతున్న కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆసాముల సమన్వయ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముషం రమేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ తదితరుల బృందంతో చేనేత మరియు టెక్స్టైల్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం కార్మికుల ఉపాధి,సంక్షేమం తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ప్రభుత్వ ,ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాలను ఉత్పత్తి చేయించడానికి ఆర్డర్స్ ఇవ్వకపోవడంతో పవర్లూమ్ పరిశ్రమను యాజమాన్యం మూసివేసింది.దీనితో కార్మికులకు చేయడానికి పని లేక ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారమై అనేక అవస్థలు పడుతున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేయించి వాటికి సంబంధించిన బకాయిలను చెల్లించలేదు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నాటి బకాయిలను చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగా వస్త్ర పరిశ్రమ మరింత సంక్షోభంలోకి నెట్టబడింది.



# ఆధ్యాత్మిక పర్యాటకంలో నూతన శకానికి నాంది



- ఏపీలో 18 సర్క్యూట్‌లలో టెంపుల్ టూరిజం
- ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రభుత్వం పెద్దపీట
- చారిత్రాత్మక దేవాలయాలు, ప్రసిద్ధి చెందిన ప్రాంతాలను అనుసంధానం చేస్తూ టెంపుల్ టూరిజం
- అందుబాటులో శీఘ్ర దర్శనం, విశేష పూజలు, అభిషేకాలు, వ్రతములు
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక చర్యలతో నూతన శకానికి నాంది పలుకుతున్నామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. విజయవాడలోని ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెంపుల్ టూరిజం ప్యాకేజీలు, వాహనాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఏపీటీడీసీ ఏర్పాటు చేసిన వాహనాలను మంత్రి కొట్టు సత్యనారాయణ, శాసన సభ్యులు మల్లాది విష్ణు జెండా ఊపి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఆధ్యాత్మిక పర్యాటకానికి పెద్ద పీట వేస్తూ భక్తులకు అందుబాటులో రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయ దర్శనాలను సులభతరం చేయటంలో భాగంగా దేవదాయ శాఖ, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ, పిల్ గ్రిమ్ పాత్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల సమన్వయంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా భక్తులకు ఆలయాల దర్శనం సులభతరం చేయటంలో భాగంగా ఒక రోజు, రెండు రోజుల ప్యాకేజీలను రూపొందించి ప్రస్తుతం 18 సర్క్యూట్ లలో అందుబాటులోకి తీసుకురావటం జరిగిందన్నారు. ఇకపై ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాల దర్శనాలకు సైతం ఇలాగే టెంపుల్ టూరిజం ద్వారా ఏర్పాటు చేయనున్నామని మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎప్పటికప్పుడు భక్తులకు అత్యాధునిక సేవలు అందుబాటులోకి తీసుకురావటానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని కొట్టు సత్యనారాయణ అన్నారు. గతంలో సీజనల్ గా ఏర్పాటు చేసిన టూర్ ప్యాకేజీలను నేడు డైలీ టూర్ ప్యాకేజీలుగా మార్పు చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

ప్యాకేజీలో భాగంగా భక్తులకు భోజనం, వసతి ఏర్పాట్లు తదితర సేవలను కూడా అందిస్తామన్నారు. రెండు రోజుల టూర్ ప్యాకేజీలో రాత్రి బస కల్పిస్తామన్నారు. భక్తులు కోరుకున్న విధంగా విశేష పూజలు, అభిషేకాలు, వ్రతములు కూడా భక్తులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ ప్యాకేజీ యాత్రల్లో భాగంగా దేవాలయ దర్శనంలో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి వారికి శీఘ్ర దర్శనం చేయిస్తామని మంత్రి కొట్టు సత్యనారాయణ వివరించారు. రాష్ట్రంలో ప్రముఖ దేవాలయాలైన తిరుమల, శ్రీశైలం, మహానంది, అహోబిలం, యాగంటి, శ్రీకాళహస్తి, అన్నవరం, సింహాచలం, అరసవల్లి, శ్రీకూర్మం, అమరావతి, భీమవరం, దాక్షారామం, సామర్లకోట, పిఠాపురం తదితర ప్రసిద్ధ ఆలయాలను అనుసంధానం చేస్తూ 18 టూర్ ప్యాకేజీలను మొదటి విడతగా ప్రారంభిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. అలాగే సాధారణ ప్యాకేజీలతో పాటు కో బ్రాండింగ్ ఏజెన్సీ, యాత్రికులు కోరుకున్న ప్యాకేజీలు అందజేస్తున్నామని మంత్రి వివరించారు. మన రాష్ట్ర భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా తీసుకువచ్చిన ఆధ్యాత్మిక టూర్ ప్యాకేజీలతో క్షేమంగా, ప్రముఖ దేవాలయాలను సులభంగా సందర్శించి దైవదర్శనం చేసుకోగలరని రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. వృద్ధులు, చిన్నారులను సైతం వెంట తీసుకువెళ్లినా ఎటువంటి ఇబ్బందులు పడకుండా సౌకర్యవంతంగా, ప్రశాంతంగా, అహ్లాదకరంగా యాత్ర ముగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు వివరించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఏఏఎల్ పద్మావతి, జనరల్ మేనేజర్ (ట్రాన్స్ పోర్ట్) ఆర్. శశిధర్, డివిజనల్ మేనేజర్ పి.ఎన్. కృష్ణ చైతన్య, అసిస్టెంట్ మేనేజర్ కె. శ్రీధర్, సెంట్రల్ రిజర్వేషన్ మేనేజర్ ఎం. సురేష్, ఏపీటీడీసీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఓడించండి

- సర్పంచులకు, ఎంపీటీసీలకు,కౌన్సిలర్‌కు, కార్పొ రేటర్లకు రాజేంద్రప్రసాద్ పిలుపు
- శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సర్పంచుల ధర్నా
- ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : కేవలం 3వేల రూపాయలుగా ఉన్న సర్పంచ్, ఎం.పీ.టీసీల గౌరవ వేతనాన్ని 15 వేలకు, కేవలం 6వేల రూపాయలుగా ఉన్న ఎంపీపీ , జడ్పిటిసిల గౌరవ వేతనాన్ని30వేల రూపాయిలకు పెంచి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచ్ల సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన సర్పంచుల ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాల రావు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నికైన సర్పంచులు, ఎంపీటీసీలకు 3వేల రూపాయల గౌరవ వేతనం ఉంటే ఎటువంటి రాజ్యాంగ ప్రతిపత్తి లేని వాలంటీర్లకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇవ్వడాన్ని ఖండిస్తూ ఈ చర్య స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, వారికి ఓటేసిన 3.50 కోట్ల గ్రామీణ ప్రజలను అవమానపరిచినట్టేనని భావిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్, ఎంపీటీసీలకు రూ.15, వేల రూపాయల గౌరవ వేతనం, ఎంపీపీ జడ్పిటిసిలకు 30 వేల రూపాయల గౌరవేతనం ఇవ్వాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చని పక్షంలో రెండు నెలల్లో జరగబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని, వైయస్సార్సీపిని ఓడించడానికి కృషి చేయాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఇది చాలా తీవ్రమైన నిర్ణయం అని తెలిసినా మరో దారి లేక నిర్ణయాన్ని తీసుకున్నామన్నారు. ప్రభుత్వం నిధులు, అధికారాలను, విధులను దొంగిలించారని, అవి తిరిగి ఇవ్వమని రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని పార్టీల వైయస్సార్సీపి, టిడిపి, బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం చివరకు అధికార పార్టీ వైఎస్ఆర్సిపి తో సహా మొదలగు పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ గత మూడు సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు, ఆందోళనలు, పోరాటాలు చేసినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని రాజేంద్రప్రసాద్ విమర్శించారు.

12,918 గ్రామాల్లోని 3 కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, స్థానిక ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయి, అసమర్థులుగా, చేతకాని వారిలా గ్రామాల ప్రజల చేత తీవ్ర నిందలు పడ్డామని, తప్పు మాది కాదని, జగన్ ది అని రాజేంద్రప్రసాద్ అన్నారు. అందుకే మళ్లీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పల్లెలు శిథిలమైపోయి, గ్రామీణ ప్రజలు నాశనమైపోతారని, స్థానిక ప్రజా ప్రతినిధులు అన్యాయమైపోతారని, అందుకే జగన్మోహన్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్పడానికి, గ్రామీణ ప్రజలకు తగిన న్యాయం చేయడానికి ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాజేంద్రప్రసాద్ చెప్పారు. వానపల్లి లక్ష్మి ముత్యాలరావు మాట్లాడుతూ రెండు నెలల్లో జరగబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని, అధికార వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని ఓడించడానికి రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ తీవ్రంగా కృషి చేయాలన్నారు. గ్రామాల, పట్టణ ప్రజలకు జగన్ చేస్తున్న అన్యాయాన్ని సాక్షాదారాలతో సహా వివరించి చెప్పి జగన్ కి వ్యతిరేకంగా ప్రజలతో ఓటు వేయించి ఓడించాలని జగన్ ఓడితేనే - మన మనుగడ అనే నినాదంతో అన్ని పార్టీల సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ ఈ రెండు నెలలు చిత్తశుద్ధితో పట్టుదలగా గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేయాలని లక్ష్మి ముత్యాలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనేవు రామకృష్ణ నాయుడు ,వై.వినోద్ రాజ్ , వాణపల్లి ముత్యాల రావు శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ సంగం అధ్యక్షులు గుండు శంకరరావు, చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, సర్పంచ్ల సంఘం రాష్ట్ర నాయకులు భానుజీ నాయుడు, అప్పలనాయుడు, రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పోస్టుల సంఖ్య పెంచండి

**సీఎం రేవంత్ రెడ్డికి ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఎడ్ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేస్తూ బీఎస్పీ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు.పోస్టుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే దాదావు 4 లక్షల మందికి కేవలం 2692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించిందని, మీరు (సీఎం రేవంత్) ఏటా రెండు సార్లు చేపట్టాలని కోరారు. నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చిన కొన్ని అంశాలను సీఎం రేవంత్ ముందు ఉంచి, వాటిని పరిశీలించాలని కోరారు.

**ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ సీఎం రేవంత్ ముందు ఉంచిన అంశాలు ప్రస్తావించారు.**

సుప్రీంకోర్టు తీర్పు మేరకు బీఎడ్ అభ్యర్థులకు ఎస్జీటీ పోస్టులకు అర్హత లేనట్లే. ఈ లెక్కన కొత్త బీఈడీ కాలేజీలకు అనుమతి ఇవ్వకపోవడం మంచిది. బీఎడ్ చేసిన వారు పాఠశాల విద్యాశాఖలో కేవలం స్కూల్ అసిస్టెంటుకు మాత్రమే అర్హులు. వాళ్ల సంఖ్య దాదావుగా నాలుగు లక్షలు ఉన్నది. కాని కేవలం 2629 పోస్టులే ప్రకటిస్తున్నట్లుగా వార్తలొస్తున్నయి. ఈ పోస్టులు ఎలాగైనా పెంచే విధంగా చూడగలరు గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించింది. నిజానికి టెట్ సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహించాలి. ఈ సారి కూడా టెట్ నిర్వహించి నోటిఫికేషన్ వేయడం చేస్తే బాగుంటుంది.

లేదా టెట్, డీయస్సీ రెండూ ఒకే సారి కూడా చేస్తే చాలా మందికి అర్హత వచ్చే అవకాశం ఉంది. ఆన్లైన్ కాబట్టి పెద్దగా సమస్య ఉండక పోవచ్చు. ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంటు ప్రమోషన్లో నిష్పత్తి ప్రస్తుతం 70:30 ఉంది. అంటే 70%పదోన్నతి, 30 %డైరెక్టు రిక్రూట్మెంట్. దీని వల్ల బీ ఎడ్ అభ్యర్థులకు పోస్టులు తక్కువ కావడమే కాకుండా సంస్థలో దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే కొన్ని గురుకులాల్లో లాగా ఈ నిష్పత్తిని 50:50 లాగా సర్వీసు రూల్స్ ను మారిస్తే అందరికీ లాభమైతది. చాలా కాలంగా ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రూట్మెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆగిపోయింది. వీళ్లను ఎంత అర్జంటుగా రిక్రూట్ చేస్తే (ప్రతి స్కూల్ కు ఒకరు) అంత మంది తెలంగాణ బిడ్డలు సృజనాత్మకంగా,ఆరోగ్యంగా తయారైతరు.

# గర్భాశయాన్ని సంరక్షించుకుందాం

- ప్రైవేటు రంగ భాగస్వామ్యంతో వైద్య ఆరోగ్యశాఖ ప్రచార కార్యక్రమం
- విశాఖ జిల్లాలో పైలెట్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్
- బేయర్ జైడస్‌తో ఇప్పటికే ఎంఓయూ కుదుర్చుకున్న వైద్య ఆరోగ్య శాఖ
- విశాఖ జిల్లాలో ఆరు నెలల పాటు పైలట్ ప్రాజెక్టు అమలు
- అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణ



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళలకు గర్భధారణ, ప్రసూతి సమయాలలో కీలక పాత్ర పోషిస్తున్న గర్భాశయాన్ని విచ్ఛిన్నం చేసే శస్త్ర చికిత్సలు ఇటీవలి కాలంలో గణనీయంగా పెరుగుతుండటంపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ దృష్టి సారించింది. ఇటువంటి శస్త్ర చికిత్సలను నిరోధించేందుకు ప్రైవేటు రంగ సంస్థల భాగస్వామ్యంతో గర్భాశయాన్ని సంరక్షించుకుందాం అన్న ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. గురువారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎపిఐఐసి సమావేశ మందిరంలో ఈ పైలట్ కార్యక్రమాన్ని ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె. నివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆందోళనకరమైన రీతిలో పెరిగిపోతున్న గర్భాశయ శస్త్రచికిత్సలను తగ్గించడానికి గర్భాశయాన్ని సంరక్షించడం అనేది చాలా ముఖ్యమైన కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ఎల్ ఎన్ జి ఐయుఎస్ ల వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు అధిక ఋతు రక్తస్రావాన్ని నిరోధించటం కోసం ఎల్ ఎన్ జి ఐయుఎస్ ల వినియోగంలో హెచ్ సిపి ల శిక్షణ నివ్వటం ద్వారా వారిని ఇందులో భాగస్వాములను చేస్తామన్నారు. ప్రయోగాత్మకంగా వైజాగ్ జిల్లాలో దీన్ని పైలట్ ప్రోగ్రాంగా చేపడతామని, తరువాత ఇతర జిల్లాలకు విస్తరించబడుతుందని ఆయన వివరించారు. హిస్టెరెక్టమీ అనేది స్త్రీ గర్భాశయాన్ని తొలగించే శస్త్రచికిత్సా ప్రక్రియ. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో, గర్భాశయ శస్త్రచికిత్స లేదా గర్భాశయాన్ని శస్త్రచికిత్స ద్వారా తొలగించడం అనేది సిజేరియన్ తర్వాత రెండవ అత్యంత సాధారణ ప్రసూతియేతర శస్త్రచికిత్స.

సాధారణంగా, ఫైబ్రాయిడ్లు, పనిచేయని గర్భాశయ రక్తస్రావం , గర్భాశయ భ్రంశం వంటి స్త్రీ జననేంద్రియ పరిస్థితులు గర్భాశయ శస్త్రచికిత్సకు సాధారణ వైద్య కారణాలు. అయినప్పటికీ, 2019-2021 నాటి 5వ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, గర్భాశయ శస్త్రచికిత్సకు అత్యంత సాధారణ కారణం అధిక నెలవారీ రక్తస్రావం/నొప్పి తర్వాత ఫైబ్రాయిడ్/తిత్తి మరియు గర్భాశయ వ్యాధి అని వెల్లడయింది. ఇటీవలి సంవత్సరాలలో, భారతదేశ ఆరోగ్య విధాన చర్చలలో గర్భాశయ శస్త్రచికిత్స అనేది అందరి దృష్టిని మరింతగా ఆకర్షించింది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో అధిక సంఖ్యలో మహిళలు గర్భాశయ శస్త్రచికిత్స చేయించుకుంటున్నారని వరుస మీడియా నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరగడంతో పాటు అవాంఛిత గర్భాశయ శస్త్రచికిత్స మహిళలకు తీవ్రమైన అనారోగ్యాన్ని కూడా కలిగించే అవకాశం వుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (2019-2021) ప్రకారం 30-39 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో ఈ ప్రక్రియ యొక్క ప్రాబల్యం 3.3%గా గుర్తించబడింది. మరియు అనేక సామాజిక బీమా కార్యక్రమాలలో అధిక రీయింబర్స్‌మెంట్ విధానాలలో ఇది ఒకటి కావటం గమనార్హం.

# చేవెళ్లలో బీఆర్ఎస్ సరికొత్త వ్యూహం?

- చేవెళ్ల ఎంపీగా బీసీ అభ్యర్థిని దింపే యోచనలో అధిష్టానం
- ఇద్దరు జడ్పీ ఛైర్మన్‌లు కాంగ్రెస్‌లో చేరడంతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న బీఆర్ఎస్
- వికారాబాద్‌లో పూలే విగ్రహం పేరుతో ఎమ్మెల్సీ కవిత సమావేశం
- అర్బన్ నుండి రాగం నాగేందర్ యాదవ్? రూరల్ నుండి నాగేందర్ గౌడ్? అభ్యర్థిత్వాలపై చర్చ





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాష్ట్ర సమితి నుండి ఇద్దరు జిల్లా పరిషత్తు చైర్మన్ లు కాంగ్రెస్ లో చేరడంతో ఎంపీ ఎన్నికల్లో వ్యూహం మార్చబోతున్నట్లు చర్చ జరుగుతోంది. అతిపెద్ద నియోజకవర్గమైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు ఉండగా అర్బన్ ఓట్లు బి ఆర్ ఎస్ వైపు రావడంతో అధిష్టానం ఎట్టి పరిస్థితుల్లోనైనా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవాలని ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపే లక్ష్యంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ అధికారం కోల్పోగానే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బిసి మంత్రం ఎత్తుకొని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ధీమ కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా వికారాబాద్ కేంద్రంగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయగా విశేష స్పందన లభించింది. కాంగ్రెస్, బిజెపిలు రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులను రంగంలోకి దింపితే బీసీ అస్త్రంగా అభ్యర్థిని బరిలోకి దింపి చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని మేదో మథనం చేస్తున్నట్లు సమాచారం. అధికారాన్ని కోల్పోయిన భారత రాష్ట్ర సమితి పార్లమెంటు అభ్యర్థులను గెలిపించుకునేందుకు కొత్తదారులు వెతుకుతుందా అన్న అనుమానాలకు బలం చేకూరుతుంది. గత రాజకీయ చరిత్రను పరిగణలోకి తీసుకుంటే రంగారెడ్డి జిల్లాలో ఒకప్పుడు బీసీ నేతలు మాణిక్యరావు పటేల్ నారాయణరావు పటేల్ కాంగ్రెస్ లో మంత్రి పదవులు చేపట్టగా తూళ్ళ దేవేందర్ గౌడ్ ఒక వెలుగు వెలిగారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో దేవేందర్ గౌడ్ రాజకీయ పార్టీ స్థాపించినప్పటికీ ఆ తర్వాత ఆరోగ్యం సహకరించక రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

మారిన రాజకీయాల నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో బలమైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన చేతల్లోనే రాజకీయాలు ఉంటాయి. కొండా వెంకట రంగారెడ్డి నుండి మొదలుపెడితే పట్నం మహేందర్ రెడ్డి వరకు రెడ్డి రాజకీయాలే ఈ జిల్లాలో కొనసాగుతున్నాయి. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కొండా వెంకట రంగారెడ్డి మనవడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీ చేయగా గెలుపొందారు. తర్వాత రాజకీయాల కారణాలతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఆదిత్యంతో రంజిత్ రెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద నియోజకవర్గమైన శేరిలింగంపల్లి నుండి భారత రాష్ట్ర సమితి అభ్యర్థి గెలుపొందడంతో ఎక్కువ ఓట్ బ్యాంకును తమ వైపు తిప్పుకునే విధంగా ఈ నియోజకవర్గంలో నుండి తెలంగాణ ఉద్యమంలో పనిచేసి టిఆర్ఎస్ లో కార్పొరేటర్ గా కొనసాగుతున్న రాగం నాగేందర్ యాదవ్ ను చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బరిలోకి దింపితే ఇలా ఉంటుందన్న చర్చ జరుగుతుంది. పిజిఆర్ ఆనంది శిష్యుడైన రాగం నాగేందర్ యాదవ్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ లోనే కొనసాగించారు. రాగం నాగేందర్ యాదవ్ ను చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారు చేస్తే ప్రధానంగా యాదవ యువత బిసి ఓట్లను అదనంగా తీసుకొస్తారని యువచనలో పార్టీ చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో నుండి అభ్యర్థిని ఖరారు చేస్తే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షునిగా పనిచేసిన నాగేందర్ గౌడ్ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావడం 2014 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చి ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి అయ్యారు. కెసిఆర్ సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత నాకు తెలంగాణ విద్యాశాఖ చైర్మన్ పదవిని అప్పగించారు. రాజకీయంగా పదవి బాధ్యతలు నిర్వర్తించిన సొంత గ్రామం వికారాబాద్ నియోజకవర్గంలో ఉండడం ఆ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడ్ కావడంతో నాకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం రాలేదు. సీఎం కేసీఆర్, టిఆర్ఎస్ కార్యనిర్వాక అధ్యక్షులు, ఎమ్మెల్యే కేటీఆర్ నాకు భవిష్యత్తులో రాజకీయ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీ గారికి ఆశించినప్పటికీ దివంగత పివి నరసింహారావు కుమార్తె పివి వాణిదేవిని పార్టీ అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించింది. అయితే భవిష్యత్తులో రాజకీయ అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేశాను. అయితే కెసిఆర్ నాయకత్వంలో పార్టీ అధిష్టానం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు నిరంతరం కృషి చేస్తూ పార్టీ క్రమశిక్షణకు, నియమ నిబంధనలకు లోబడి పని చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాగేందర్ గౌడ్ పరిగి నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జిగా పనిచేశారు. తాజా రాజకీయాల నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ ప్రతిష్టత్మకంగా మారిన పరిస్థితుల్లో బీసీ అభ్యర్థిని బరిలోకి దింపితే గెలిచే అవకాశాలు కూడా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా వ్యూహాలు మార్చే కెసిఆర్ ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనైనా బలమైన వ్యూహంతోనే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతారు అన్న చర్చ సాగుతోంది.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఐఏఎస్ అధికారి ఇంతియాజ్



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఏ.ఎండి. ఇంతియాజ్. స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఇంతియాజ్, సెర్ప్ సీఈవోగా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఇంతియాజ్. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కర్నూలు మేయర్ బి.వై.రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వి. శివారెడ్డి, చౌదరి పురుషోత్తమనాయుడు

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర జేఏసీలోని 108 సంఘాల నాయకత్వాల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు విధానంలో ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో సేవలందిస్తున్న కార్మికుల ఆర్థిక, ఆర్థికేతర, సామాజిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహిస్తామని ఏపీ ఎన్జీజీవో నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వి. శివారెడ్డి, చౌదరి పురుషోత్తమ నాయుడు అన్నారు. రాష్ట్ర సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కో ఆప్షన్ విధానంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా వీరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఎన్జీవో సంఘం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నిరసనల కారణంగా తమకు ఇచ్చిన హామీలన్నిటిని ప్రభుత్వం నుంచి రాబట్టడమే తమ మొదటి కార్యక్రమంగా పేర్కొన్నారు. మాజీ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన పదవీకాలంలో తనకు అండదండగా నిలిచిన జేఏసీ లోని ఉద్యోగ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నూతనంగా ఎన్నికైన నాయకులకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వందల సంఖ్యలో నాయకులు తరలివచ్చి పుష్ప మాలలతో సత్కరించారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్, కార్యదర్శి ఎండి ఇక్బాల్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, కోశాధికారి రంగారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జగదీష్, క్యాపిటల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు నాగభూషణం, సూర్యనారాయణ రెడ్డి,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి రెండేళ్లు

**రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి రెండేళ్లు పూర్తి అయ్యింది. అమెరికా నేతృత్వంలోని నాటో కూటమి రష్యా సరిహద్దుల దాకా విస్తరణకు ప్రణాళికలు రచిస్తుందని పుతిన్ ఆగ్రహంతో ఉన్నారు. ఉక్రెయిన్‌ను భాగస్వామ్య దేశంగా చేర్చుకునేందుకు నాటో ప్రయత్నించింది. దీంతో రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైంది. ఉక్రెయిన్ లోని డాన్ బాస్ ప్రాంతంలో రష్యన్ మాట్లాడేవారిపై ఉక్రెయిన్ ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. 2014 నుంచి మారణకాండకు పాల్పడుతోందని ఆరోపించింది. 2022, ఫిబ్రవరి 24న ప్రత్యేక మిలటరీ ఆపరేషన్ చేపట్టింది. డాన్‌బాస్ విమోచనం, నాజీయిజం నిర్మూలనే లక్ష్యమని ఆపరేషన్ ప్రారంభించారు ఈ రెండేళ్లలో రష్యా సాధించింది ఏంటో ఎవరికీ అర్థం కాని పరిస్థితి మరోమారు అక్కడి పరిస్థితి వీక్షించాల్సి ఉందని విశ్లేషకులు చెపుతున్న క్రమంలో ప్రత్యేక కథనం**

ధిక్కార స్వరాన్ని వినిపించిన చిట్టెలుక ఉక్రెయిన్ మీద యుద్ధానికి దిగిన రష్యా దాష్టీకానికి రెండేళ్లు నిండాయి. నాటో కూటమిలో ఉక్రెయిన్ చేరాలని నిర్ణయించుకోవటంతో ఈ మొత్తం వివాదం మొదలైంది. ఆ దేశాన్ని తమ కూటమిలో చేర్చుకోకుండా నిషేధించాలని రష్యా అధినేత పుతిన్ 2021 డిసెంబరు 17న నాటోను బెదరించారు. కానీ.. ఉక్రెయిన్ అధినేత జెలెనెస్కీ దానిని ధిక్కరించారు. దీంతో 2022 జనవరి 17న ఉక్రెయిన్ పొరుగును ఉన్న తన మిత్రదేశమైన బెలారస్‌తో కలసి రష్యా 6 వేలమంది సైనికులు, 60 జెట్ విమానాలతో భారీ సైనిక విన్యాసాలకు దిగటం, అటు నాటో కూటమి రష్యా ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ తన దళాలను సిద్ధం చేయటంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఉక్రెయిన్ బోర్డర్‌లోని, 2014లో రష్యా ఆక్రమించుకున్న క్రిమియా వద్ద ఫిబ్రవరి 10న రష్యా మిలిటరీ విన్యాసాలు మొదలై 10 రోజుల పాటు సాగాయి. దీంతో తమ దేశంలోని అంతర్భాగాలుగా ఉంటూ, రష్యా మద్దతుతో స్వాతంత్ర్యం ప్రకటించుకున్న తూర్పు ప్రాంతాల తిరుగుబాటు సంస్థల మీద ఫిబ్రవరి 17న ఉక్రెయిన్ మిలిటరీ విరుచుకుపడింది. సరిగ్గా 4 రోజుల తర్వాత (ఫిబ్రవరి 21) ఉక్రెయిన్‌లో స్వాతంత్ర్యం ప్రకటించుకున్న డొటెస్క్, లుహాన్స్కలను స్వతంత్ర దేశాలుగా రష్యా అధినేత పుతిన్ ప్రకటించటంతో బాటు ఉక్రెయిన్ మీద సైనిక చర్యకు ఆదేశాలిచ్చారు. దీంతో ఫిబ్రవరి 24న దాడులు మొదలయ్యాయి. ఈ దాడులను ముందుగా గమనించిన అమెరికా.. రష్యా దుర్మార్గాన్ని ప్రపంచానికి బహిరంగపరచింది. దాడులను ఆపకపోతే.. ఆర్థిక ఆంక్షలు తప్పవంటూ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరిను రష్యా పెడచెవిన పెట్టింది. ఇలా రెండేళ్ల నాడు ఈ యుద్ధం మొదలైంది.

**రష్యా పై చేయి :** మొత్తంగా చూసినప్పుడు ఈ రెండేళ్లలో ఉక్రెయిన్ మీద రష్యా పై చేయి సాధించింది. పలు పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు అండగా నిలిచి, ఆయుధాలు ఇచ్చినా ఆ వ్యూహం పెద్దగా ఫలితాలు ఇవ్వలేకపోయింది. ఇరువైపులా లక్షల్లో ప్రాణనష్టం జరిగినా.. వాటికి ఎలాంటి ఆధారాలూ బయటపడకుండా రెండు పక్షాలూ జాగ్రత్త పడ్డాయి. అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు రష్యా మీద ప్రకటించిన ఆంక్షలు ఆ దేశాన్ని ఏమాత్రం ప్రభావితం చేయలేకపోయాయి. అంతర్జాతీయంగా రష్యా మీద ఒత్తిడి తీసుకొచ్చి ఆ దేశాన్ని అభద్రతా భావంలోకి నెట్టాలని ప్రచారం మొదలు పెట్టిన ఆ దేశాలకు రష్యా కూడా అదే రీతిలో జవాబిచ్చింది.దీంతో ఉక్రెయిన్‌కు అండగా నిలిచిన పశ్చిమ దేశాల్లోని ప్రజల్లో.. ‘ ఈ దారిన పోయే దరిద్రాన్ని మనమెందుకు తలకు రుద్దుకోవాలి’ అనే చర్చ ఆరంభమైంది. ఈ చర్చ వేడి పెరగటంతో ఇది తమ పదవులకు ఎసరు పెడుతుందేమోమోననే భయం ఆ దేశాల పాలకుల్లో మొదలై, ఒక్కొక్కరూ నెమ్మదిగా వెనక్కి తగ్గుతున్నారు. అటు అమెరికా, రష్యా ఎన్నికల్లోనూ ఇది ఒక ప్రధాన అంశమై కూర్చోవటంతో ఈ పీటముడిని నేర్పుగా విప్పుకుని, జనంలో కనిపిస్తున్న అసంతృప్తిని చల్లార్చి, ఎన్నికల్లో విజయం సాధించాలని ఈ అగ్రదేశాల పాలకులు ప్రయత్నిస్తున్నారు. అధ్యక్ష్య ఎన్నికలు ముంగిట్లో ఉన్న అమెరికా.. తన నాయకత్వంలోని నాటో కూటమికి ఆయుధసాయమే తప్ప నేరుగా తన సేనలను యుద్ధంలోకి దించే పరిస్థితి కనిపించటం లేదు.

**ఇక ప్రస్తుత యుద్ధ పరిస్థితులను గమనిస్తే..** తూర్పు ఉక్రెయిన్‌లోని అడీవికా ప్రాంతం రష్యా చేతిలోకి వచ్చింది. వెంటనే ఉక్రెయిన్‌కు మద్దతుగా డెన్మార్క్ ‘ మా వద్ద ఉన్న శతఘ్నులన్నీ మీకు ఇచ్చేస్తాం’ అని ప్రకటించినా ‘ మీరు ఇచ్చినా.. మేం వాటిని వాడే శక్తి లేదు’ అని ఉక్రెయిన్ తన నిస్సహాయతను వ్యక్తం చేసింది. 2023 మే నెల తర్వాత రష్యా యుద్ధంలో సాధించిన అతి పెద్ద విజయమిది. అయితే.. ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు తానే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేశానని ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించుకుంది. గత నాలుగైదు రోజులుగా రష్యా రెట్టించిన ఉత్సాహంతో దాడులకు దిగింది.యుద్ధం మీద ఆయా దేశాల స్పందనలు విచిత్రంగా ఉన్నాయి. ‘యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో మమ్మల్ని అడగొద్దని తాజాగా జెలెన్ స్కీ మీడియాతో వ్యాఖ్యానించారు. మరోవైపు చైనా ఈ సంక్షోభంలో తటస్థంగా ఉన్నట్లు ప్రకటించింది. అయితే.. దీనికి భిన్నంగా ‘అన్ని స్థాయిల్లో చైనాతో మా సంబంధాలు కొనసాగుతున్నాయి’ అని ఉక్రెయిన్ ప్రకటించటం చైనాకు కాస్త తలనొప్పిగా మారింది. ‘ఐరోపాకు రాబోయే తరం వరకు వదలని పెద్ద ముప్పు.. రష్యా’ అంటూ బ్రిటన్ లేబర్ పార్టీ నేత డేవిడ్ లామీ విసుక్కున్నాడు. ఉక్రెయిన్ జీవన్మరణ స్థితిలో ఉందని, దాని భవిష్యత్తు తమ చేతిలోనే ఉందని పుతిన్ అంటున్నాడు.

**దాష్టీకానికి గురైన ఉక్రెయిన్‌కు తాము మద్దతునిస్తున్నా..** ఆ దేశంతో తమకు ఆహార ధాన్యాలు, ట్రక్కుల రవాణా సమస్యలు ఉన్నట్లు పోలాండ్ మంత్రి సికోర్‌స్కీ సన్నాయి నొక్కులు నొక్కాడు. ఉక్రెయిన్ భద్రంగా ఉండాలంటే.. ఐరోపా యూనియన్ సభ్యత్వమే మార్గమని ఆ సంస్థ ప్రతినిధి జోసెఫ్ బోరెల్ చెప్పుకొచ్చాడు. మరో ఏడాదిన్నర పాటు ఉక్రెయిన్ పౌరులకు వీసాలను పొడిగిస్తున్నట్లు



## ‘అణు యుద్ధం’ ముప్పు..



ఉక్రెయిన్‌లో తమ లక్ష్యాలను సాధించి తీరతామని రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి స్పష్టం చేశారు. ఈ యుద్ధంలో అతిగా జోక్యం చేసుకోవడం వంటి చర్యలు.. ప్రపంచ అణు సంఘర్షణ ముప్పుతో నిండిఉన్నాయని పశ్చిమ దేశాలను హెచ్చరించారు. వచ్చే నెలలో అధ్యక్ష ఎన్నికల వేళ.. ఆయన దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మాస్కో తన భద్రతను, సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకుంటోందని, ఉక్రెయిన్‌లోని తమ వారిని కాపాడుతోందన్నారు. కీవ్‌లో నిస్సైనికీకరణ జరిగేలా చూసి, ‘నాటో’లో చేరకుండా చేయడం తన లక్ష్యమని పుతిన్ పలుమార్లు చెప్పిన విషయం తెలిసిందే. “పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు బలగాలను తరలించాలనుకోవడం తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. వారి భూభాగాల్లోని లక్ష్యాలనూ ఛేదించగల ఆయుధాలు మా వద్ద ఉన్నాయి. ఆ దేశాల నాయకులు ఎటువంటి కఠినమైన సవాళ్లను ఎదుర్కోలేరు. యుద్ధం అంటే ఏంటో వారు మర్చిపోయారు” అని పుతిన్ విరుచుకుపడ్డారు. భవిష్యత్తులో ఉక్రెయిన్‌లో పాశ్చాత్య బలగాల మోహరింపు అంశాన్ని కొట్టిపారేయలేమని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై పుతిన్ ఈమేరకు స్పందించినట్లు తెలుస్తోంది. ఐరోపాలోని ‘నాటో’ దేశాలకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందన్న ఆరోపణలు అసంబద్ధమైనవిగా పేర్కొన్నారు.

**ఈ సమస్యకు పరిష్కారం సూచించగల కెపాసిటీ** బ్రిటన్ తెలిపింది. ఇలాంటి పో పొడి స్పందనలను బట్టి పశ్చిమ దేశాలేవీ ఉక్రెయిన్‌ను కాపాడేందుకు గానీ, ఈ సమస్యకు పరిష్కారం సూచించగల కెపాసిటీ, పలుకుబడి ఆ దేశాలకు లేదని తెలుస్తోంది.రెండేళ్లు సర్వశక్తులూ కూడగట్టి ఆయుధ, ఆర్థిక, మానవతా సాయాలను అందించటంతో బాటు అంతర్జాతీయంగా రష్యామీద మాటల యుద్ధం చేసిన దేశాలు ఇప్పుడు ఆయాసపడటాన్ని రష్యా కొంటెగా గమనిస్తోంది. అయితే.. అదే సమయంలో నాటో కూటమి మాత్రం ఇంకా ఐక్యంగానే ఉంది. ఫిన్లాండ్ కొత్తగా ఈ కూటమిలో చేరగా, డెన్మార్క్ ఆ దిశగా అడుగులు వేస్తోంది. బాల్టిక్ దేశాలు (ఎస్టోనియా, లాట్వియా, లిథువేనియా) ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తుండగా, నాటోలోని హంగరీ, స్లోవేకియా మాత్రం ‘ఆ.. ఎంత చేసినా రష్యాను ఆపటం మన వల్ల కాదు’ అనే ధోరణిలో ఉన్నాయి. 2023 ఎన్నికల్లో స్లోవేకియాలో రష్యాకు అనుకూలంగా ఉండాలని నినదించిన స్లోవాక్ సోషల్ డెమోక్రసీ పార్టీ 22.9శాతం ఓట్లతో పెద్ద పార్టీగా అవతరించింది. అలాగే.. నెదర్లాండ్‌లో ‘జెలెనెస్కీకి మిలిటరీ సాయం తగ్గించాలి’ అని ప్రచారం చేసిన ఫ్రీడమ్ పార్టీ నెదర్లాండ్స్‌లో గెలిచింది.

**ఉక్రెయిన్‌కు 54 బిలియన్ డాలర్ల అదనపు సాయం...** ఉక్రెయిన్‌కు 54 బిలియన్ డాలర్ల అదనపు సాయం అందించాలన్న నాటో ప్రతిపాదనకు హంగరీ అభ్యంతరం తెలిపింది. మొత్తంగా.. ఈ నాటో దేశాలన్నీ.. ఉక్రెయిన్ సేనలకు తాము పంపిన ఆయుధాల శిక్షణనివ్వటానికి పరిమితం అవుతూనే.. ప్రపంచ వేదికల మీద పెద్దగొంతుతో రష్యా ఒంటెత్తుపోకడను నిరసిస్తున్నాయి గానీ, ‘ అనవసరంగా రెచ్చిపోయి ఈ రొంపిలో దిగాం.. ఎలా బయట పడాలో ఏమో’ అని ఆ దేశాలు లోలోన మథనపడుతున్నాయి. ‘ప్రిస్టేజ్‌కి పోతే రష్యా చేతిలో ఓటమి తప్పదు.. వెనక్కి తగ్గి రష్యాతో ఒప్పందం కుదుర్చుకుందామంటే ఆ దేశం ఓకే చెప్పేలా లేదు’ అనే భయమూ వాటిని వేధిస్తోంది.

**అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రధానాంశంగా ..** అటు.. అమెరికాలోనూ ఇది అధ్యక్ష ఎన్నికల ప్రధానాంశంగా మారుతోంది. ‘ప్రపంచంలో ఎవడెవడో తన్నుకు చస్తుంటే.. మనం ఎందుకు సైనికులను పంపాలి? ఆ ఖర్చంతా మనమెందుకు భరించాలి? అమెరికా తన సమస్యలను పరిష్కరించుకోవటానికే పరిమితం కావాలి’ అని గొంతు చించుకున్న ట్రంప్ ఇప్పటికీ అదే మాటకు కట్టుబడి ఉంటున్నాడు. ఈ అంశంలో బైడెన్ మాత్రం ‘ పెద్దన్న దేశంగా మనం మరీ మడికట్టుకుని చూస్తూ ఊరుకోకూడదు’ అన్నట్లు మాట్లాడుతున్నాడు. మరోవైపు ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక.. చైనా తటస్థంగా ఉన్నా అది రష్యాకు దగ్గరైంది. రష్యా నుంచి తన దిగుమతులనూ బాగా పెంచుకుంటూ వస్తోంది. దీంతో కోల్డ్ వార్ సమయంలో మాదిరిగా రష్యా, చైనాల మధ్య విభేదాలను వినియోగించుకునే అవకాశమూ అమెరికాకు లేకుండా పోయింది.

**కొరియా యుద్ధ విరమణ నమూనాలో ముగింపు ..** అయతే.. ఈ యుద్ధానికి ఒక కొరియా యుద్ధ విరమణ నమూనాలో ఒక ముగింపునివ్వవచ్చని కొందరు అంతర్జాతీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. 1950వ దశకంలో ఉత్తర, దక్షిణ కొరియాలు కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకుని, రెండు దేశాలుగా విడిపోయాయి. ఆ సమయంలో దక్షిణ కొరియా రక్షణకు నాటో కూటమి హామీ ఇచ్చింది. అయితే.. ఆ రోజు నుంచి నేటివరకు ఉభయ కొరియాల మధ్య ఏ అధికారిక యుద్ధ విరమణ ఒప్పందం లేదు. అయితే.. ఇది ఆచరణ సాధ్యం కాదని, దక్షిణ కొరియాకు నాటో అభయం ఇచ్చినట్లుగా ఉక్రెయిన్‌కూ ఇచ్చేందుకు నాటో ముందుకొస్తే.. అందుకు రష్యా ఒప్పుకోదని, కనుక కొరియా నమూనా ఇక్కడ వర్కవుట్ కాదని మరికొందరు నిపుణులు చెబుతున్నారు.

మొత్తంగా చూస్తే.. ఈ వివాదంలో ఎవరూ గెలించిదీ లేదు. అలాగే పూర్తిగా ఓడిందీ లేదు. కానీ..చిన్న దేశమైన ఉక్రెయిన్‌కు ఇది పూడ్చుకోలేని నష్టంగా మారుతోంది. రానున్న రోజుల్లో రష్యా, ఉక్రెయిన్ దేశాల్లో ఎన్నికలు రానుండటంతో కొత్తగా సైనికుల భర్తీ జరిగే పరిస్థితి లేదు. అటు ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్న చిన్నచిన్న పశ్చిమ దేశాల్లోనూ ప్రభుత్వాల మీద వ్యతిరేకత పెరుగుతూ పోతోంది. ఈ దేశాలేవీ ఊహించని రీతిలో పుతిన్.. ఇరాన్, ఉత్తర కొరియా నుంచి యుద్ధ సామాగ్రిని సాయంగా పొందగలగటం వాటికి ఊహించని పరిణామంగా మారింది. ‘తక్షణం బేషరతుగా లొంగిపోతే క్షమిస్తా’ అంటూ ఉక్రెయిన్‌కు పుతిన్ సూచిస్తున్నాడు. కానీ.. పదేళ్ల నాడు మీరు ఆక్రమించిన క్రిమియాతో సహా అన్ని ప్రాంతాలనూ తిరిగిస్తేనే తప్ప రాజీ మాటే లేదని ఉక్రెయిన్ భీష్మించుకుని కూర్చోవటం, మరోవైపు నవంబరులో అమెరికాలో ఎన్నికలు వంటి పలు కారణాలతో ఈ యుద్ధం కొత్త ఏడాది



- సత్య

## కోహ్లీ, రోహిత్ శర్మలు కూడా దేశవాళీ క్రికెట్ ఆడాలి: మాజీ క్రికెటర్


దేశవాళీ క్రికెట్కు ప్రాధాన్యతనిస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీసుకున్న నిర్ణయాన్ని భారత మాజీ వికెట్ కీపర్ కీర్తి ఆజాద్ స్వాగతించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు కూడా దేశవాళీ క్రికెట్ ఆడాలని అభిప్రాయపడ్డాడు. ఇక దేశవాళీ క్రికెట్కు ప్రాధాన్యత ఇవ్వని టీమిండియా స్టార్ ప్లేయర్స్ ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్లపై బీసీసీఐ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది.వార్షిక కాంట్రాక్ట్లో వారికి అవకాశం ఇవ్వలేదు. 2023-24 ఏడాదికి సంబంధించిన భారత ఆటగాళ్ల వార్షిక కాంట్రాక్టను బీసీసీఐ బుధవారం ప్రకటించింది. గతేడాది గ్రేడ్ బీ కాంట్రాక్ట్ కలిగిన శ్రేయస్ అయ్యర్, గ్రేడ్ సీలో ఉన్న ఇషాన్ కిషన్ల కాంట్రాక్టను తొలగించింది. ఈ వార్షిక కాంట్రాక్ట్లకు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ల పేర్లను పరిగణలోకి తీసుకోలేదని బీసీసీఐ తమ ప్రకటన లో పేర్కొంది. ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు స్వాగితిస్తుంటే.. మరికొందరు మాత్రం తప్పుబడుతున్నారు. రూల్స్ అందరికి వర్తింపజేయాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ వ్యవహారంపై మాట్లాడిన కీర్తి ఆజాద్ బీసీసీఐ నిర్ణయానికి మద్దతుగా నిలిచాడు. 'ఇదో అద్భుతమైన నిర్ణయం. ప్రతీ ఒక్కరూ రంజీ క్రికెట్ ఆడాల్సిందే. కానీ ప్రస్తుతం ఐపీఎల్కే ఎక్కువ ప్రాధాన్యత ఉంది. ఐపీఎల్ మంచి వినోదాత్మకమైన టోర్నీ.



### హార్దిక్ పాండ్యా లాంటి వాళ్లకు లేని ఆంక్షలు

# ఇషాన్, శ్రేయాస్పై ఎందుకు?

- ఇదెక్కడి వివక్ష? బీసీసీఐపై ఇర్ఫాన్ పఠాన్ ఫైర్!
- నిన్న సెంట్రల్ కాంట్రాక్టు ప్రకటించిన బీసీసీఐ
- అయ్యర్, ఇషాన్కు దక్కని చోటు
- రంజీల్లో ఆడకుండా ఐపీఎల్కు ప్రాక్టీస్ చేస్తుండడమే కారణం!
- యువ ఆటగాళ్లకు ఇదో గట్టి హెచ్చరిక అన్న ఇర్ఫాన్
- వారిద్దరూ మరింత బలంగా జట్టులోకి వస్తారని ఆశాభావం



భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించిన 2023-24 వార్షిక కాంట్రాక్ట్లపై మాజీ ఆల్రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. కాంట్రాక్ట్లు కేటాయించే విషయంలో బీసీసీఐ అవలంభించిన ద్వంద్వ వైఖరిని నిలదీసాడు. ఏ ప్రాతిపాదికన కాంట్రాక్ట్లు కేటాయించారని సోషల్ మీడియా వేదికగా బీసీసీఐ పెద్దలను ప్రశ్నించాడు. భారత ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్ట్లను బీసీసీఐ బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తం నాలుగు గ్రేడ్లో ఆటగాళ్లు ఈ వార్షిక కాంట్రాక్ట్లు అందుకున్నారు. టీ20ల్లో సత్తా చాటిన యువ ఆటగాళ్లందరికీ దాదావు కాంట్రాక్ట్లు దక్కాయి. ఇక దేశవాళీ క్రికెట్కు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే కారణాలతో శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్లపై బీసీసీఐ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. 'వార్షిక కాంట్రాక్ట్లో ఈ సారి శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ల పేర్లను పరిశీలించడం లేదు.'అని బోర్డు తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ ఆదేశాలను ఈ ఇద్దరూ ఆటగాళ్లు బేఖాతరు చేశారు. దాంతో వారిపై బోర్డు చర్యలు తీసుకుంది. అయితే గాయంతో వన్డే ప్రపంచకప్ మధ్యలోని తప్పుకొని ఇప్పటి వరకు ఏ టోర్నీ ఆడని హార్దిక్ పాండ్యాకు ఏ గ్రేడ్ కాంట్రాక్ట్ కేటాయించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హార్దిక్ పాండ్యా సైతం దేశవాళీ క్రికెట్ కంటే ఐపీఎల్కే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడని, ఐపీఎల్ కోసమే సిద్ధమవుతున్నాడని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియా వేదికగా నిలదీసాడు. 'శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్లు ఇద్దరూ ఎంతో ప్రతిభావంతులు. నేలకు కొట్టిన బంతిలా బలంగా వుంజుకుంటున్నారని ఆశిస్తున్నా. రెడ్ బాల్ క్రికెట్ ఆడవద్దని నిర్ణయించుకున్న హార్దిక్ పాండ్యా.. అతనిలా నిర్ణయం తీసుకున్న ఆటగాళ్లు.. జాతీయ జట్టుకు ఆడనప్పుడు దేశవాళీ వైట్బాల్ క్రికెట్ ఆడాలా..? రూల్స్ అందరికి వర్తించకపోతే భారత్ క్రికెట్ ఆశిస్తున్న ఫలితాలను సాధించలేదు.'అని ఇర్ఫాన్ పఠాన్ ట్వీట్ చేశాడు.

డిసెంబరులో సౌతాఫ్రికా టూర్ నుంచి స్వదేశానికి చేరుకున్న ఇషాన్ కిషన్ వ్యక్తిగత కారణాలు చెప్తూ రంజీటఫీలో ఝార్ఖండ్ జట్టుకు దూరంగా ఉంటూనే ఐపీఎల్ కోసం ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. మరోవైపు, శ్రేయాస్ అయ్యర్ కూడా ముంబై జట్టుకు దూరంగా ఉన్నాడు. బరోడాతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో ఆడలేదు. ఇంగ్లండ్తో రెండో టెస్టుకు ముందు అతడిని జట్టు నుంచి తప్పించినప్పటికీ రంజీలో ఆడేందుకు అయ్యర్ విముఖత ప్రదర్శించాడు. అయితే, మార్చి 2న జరగున్న రంజీ సెమీఫైనల్లో మాత్రం అతడు ఆడే అవ కాశం ఉంది. రంజీ ట్రోఫీలో ఆడని అయ్యర్, ఇషాన్ కిషన్ను కాంట్రాక్ట్ నుంచి బీసీసీఐ తప్పించింది. దీనిపై టీమిండియా మాజీ బౌలర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు.

వారిద్దరూ నైవుణ్యం ఉన్న ఆటగాళ్లని, త్వరలోనే వారు మరింత బలంగా జట్టులోకి వస్తారని పేర్కొన్నాడు. హార్దిక్ పాండ్యా రెడ్ బాల్ క్రికెట్ ఆడాలని అనుకోవడం లేదని, అతడితోపాటు ఇతర ఆటగాళ్లు జాతీయ జట్టుకు ఆడనప్పుడు దేశవాళీ వైట్బాల్ క్రికెట్ ఆడాలని, దీనిని అందరికీ వర్తింపజేయాలని పేర్కొన్నాడు. లేదంటే భారత క్రికెట్ అనుకున్న లక్ష్యాలను సాధించలేదని పేర్కొన్నాడు. జాతీయ జట్టుకు ఆడనప్పుడు ఇండియన్ క్రికెటర్లు అందరూ దేశవాళీ క్రికెట్లో ఆడాలని బీసీసీఐ చెప్పాలని ఇర్ఫాన్ పేర్కొన్నాడు. అయ్యర్, ఇషాన్ను తప్పించడంతో యువ ఆటగాళ్లకు స్ట్రాంగ్ మెసేజ్ ఇచ్చినట్టు అయిందన్నాడు.

ఇర్ఫాన్ పఠాన్కు మద్దతుగా అభిమానులు బీసీసీఐపై విమర్శలు గుప్పిస్తున్నారు. 2018 నుంచి హార్దిక్ పాండ్యా దేశవాళీ క్రికెట్ ఆడటం లేదని, అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం వెనుక ఉన్నద్వంద్వ వైఖరి ఏంటని ప్రశ్నిస్తు న్నారు. జాతీయ జట్టుకు ఆడని ఆటగాళ్లు ఫిట్గా ఉంటే దేశవాళీ క్రికెట్ ఆడాలనే నిబంధన హార్దిక్ పాండ్యాకు ఎందుకు వర్తించదని నిలదీ స్తున్నారు. రూల్స్ అన్నప్పుడు అందరికీ సమంగా ఉండాలని, గుజరాత్ ఆటగాళ్లకు ఒకలా.. ఇతరులకు మరోలా ఉండకూడదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఆయన ఐపీఎల్ టైటిల్ గెలవడం

# నా డ్రీమ్...



టీమిండియా మాజీ కెప్టెన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన అభిమాన క్రికెటరని సౌతిండియా స్టార్ హీరోయిన్ వర్ష బొల్లమ్మ తెలిపింది. బెంగ ళూరుకు చెందిన ఈ ముద్దు గుమ్మ.. ఆర్సీబీకి తాను డై హార్డ్ ఫ్యాన్ అని, కోహ్లీ ఐపీఎల్ టైటిల్ అందుకోవడం తన కలని చెప్పింది. ఐపీఎల్ 2024 సీజన్లో అది జరుగుతుందనే నమ్మకంతో ఉన్నానని పేర్కొంది. ప్రస్తుతం వర్ష బొల్లమ్మ 'ఊరు పేరు భైరవకోన'అనే తెలుగు సినిమాలో హీరోయిన్గా నటించింది.

ఈ సినిమా ప్రమోషన్ కార్యక్ర మాల్లో పాల్గొన్న ఆమెను.. క్రికెట్ గురించి ప్రశ్నించగా ఆసక్తికర విషయాలు చెప్పింది. 'విరాట్ కోహ్లీ నా అభిమాన క్రికెటర్. ఆయన కోసమే నేను ఐపీఎల్ చూడటం మొదలుపెట్టాను. కోహ్లీ ఐపీఎల్ టైటిల్ అందుకోవడం నా కల. ఈ సారి అది జరు గుతుందని ఆశిస్తున్నాను. కచ్చితంగా ఈసారి ఆర్సీబీ టైటిల్ గెలుస్తుంది.'అని వర్ష బొల్లమ్మ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. ఆర్సీబీ అంటే ఏమోషన్ అని, వర్ష బొల్లమ్మ నిరూపించిందని ఆ జట్టు ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. టాలీవుడ్లోకి సాదాసీదాగానే ఎంట్రీ ఇచ్చి.. చాలా తక్కువ సమయంలోనే ఎక్కువ చిత్రాలతో విశేషమైన గుర్తింపును తెచ్చుకున్న బ్యూటీ వర్ష బొల్లమ్మ. తెలుగులో ఈ అమ్మడు వరుస ఆఫర్లతో దూసుకుపోతోంది. ప్రస్తుతం ఆమె నటించిన 'ఊరు పేరు భైరవకోన' సినిమా రిలీజ్కు రెడీగా ఉంది. ఈ చిత్రంలో సందీప్ కిషన్ హీరోగా నటించాడు. ఐపీఎల్ 2024 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. చెన్నై వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్తో జరిగే తొలి మ్యాచ్లో ఆర్సీబీ తమ క్యాంపైన్ను ప్రారంభించనుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీసీసీఐ 22 మ్యాచ్ల షెడ్యూల్ మాత్రమే వెల్లడించింది. మిగతా మ్యాచ్ల వివరాలను ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం ప్రకటించనుంది. ప్రస్తుతం విరాట్ కోహ్లీ.. కుటుంబంతో లండన్లో ఉన్నాడు. ఇటీవలే అతని సతీమణి అనుష్క శర్మ రెండో బిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తమ వారసుడికి విరుష్క అకాయ్ అని పేరు పెట్టుకుంది. విరాట్ కోహ్లీ నేరుగా ఐపీఎల్ 2024 సీజన్ ఆడే అవకాశం ఉంది.

### ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్ల

# కాంట్రాక్టుల రద్దుపై స్పందించిన రవిశాస్త్రి

- రంజీ ట్రోఫీలో ఆడాలనే నిబంధనను ఉల్లంఘించినందున ఇషాన్, శ్రేయాస్లపై వేటు
- ఇద్దరూ తిరిగి పుంజుకొని బలంగా జట్టులోకి పునరాగమనం చేయాలని ఆకాంక్షించిన క్రికెట్ దిగ్గజం
- సవాళ్లను అధిగమించాలని సూచన



రంజీ ట్రోఫీలో ఆడాలనే నిబంధనను ఉల్లంఘించిన యువక్రికెటర్లు శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్పై బీసీసీఐ వేటు వేసింది. వీరిద్దరినీ సెంట్రల్ కాంట్రాక్టుల నుంచి తప్పించింది. ఈ పరిణామంపై టీమిండియా మాజీ క్రికెట్ దిగ్గజం రవిశాస్త్రి స్పందించారు. ఇద్దరూ తిరిగి బలం వుంజుకోవాలని, జట్టులోకి వునరాగమనం చేయాలని ఆయన సూచించారు. క్రికెట్లో వునరాగమనాలను స్ఫూర్తిగా నిర్వచిస్తుంటారు. శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ లోతుగా పరిశీలించుకోండి. సవాళ్లను అధిగమించండి. మరింత బలంగా తిరిగి రండి. గతంలో మీరు సాధించిన విజయాలు మీ సామర్థ్యాలకు నిదర్శనం. మీరు మరొకసారి గెలుస్తారనడంలో సందేహం లేదు అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. కాగా బీసీసీఐ బుధవారం రాత్రి ఈ ఏడాది ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్టులను ప్రకటించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, పేసర్ జస్ప్రీత్ బుమ్రా, స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా టాప్ కాంట్రాక్టులో తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. అయితే శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ల పేర్లను ఏ విభాగంలోనూ పరిగణనలోకి తీసుకోలేదు. కాగా కిషన్ వ్యక్తిగత కారణాలతో గతేడాది డిసెంబర్లో దక్షిణాఫ్రికా పర్యటన నుంచి తప్పుకున్నాడు. అయితే ఆ తర్వాత రంజీ ట్రోఫీ ఆడకుండా ఇంటికే పరిమితమయ్యాడు. ఐపీఎల్పై దృష్టిసారించినట్టు వార్తలు వచ్చాయి. ఇక శ్రేయాస్ అయ్యర్ ఇంగ్లండ్తో రెండో టెస్ట్ తర్వాత జట్టుకి అందుబాటులోకి రాలేదు. రంజీ క్రికెట్ కూడా ఆడలేదు. అయితే మార్చి 2 నుంచి ప్రారంభమయ్యే రంజీ సెమీఫైనల్కు ఆడేందుకు సెలెక్ట్ అయ్యాడు.

# భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ

అయిదు టెస్టుల సిరీస్లో భాగంగా ధర్మశాల వేదికగా ఇంగ్లండ్తో జరగనున్న చివరి టెస్టుకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఊహించినట్లుగానే కేఎల్ రాహుల్ ఆఖరి టెస్టుకు దూరమయ్యాడు. మరోవైపు రంజీ ట్రోఫీ సెమీఫైనల్ కోసం ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్ను జట్టు నుంచి విడుదల చేశారు. అయితే జట్టు అవసరాలను బట్టి అతడు తిరిగి టీమిండియాతో చేరతాడని సెక్రటరీ జై షా నేతృత్వంలో బీసీసీఐ ప్రెస్నోట్ రిలీజ్ చేసింది. ఈసారి జట్టు ప్రకటనతో పాటు స్టార్ క్రికెటర్లు మహ్మద్ షమి, కేఎల్ రాహుల్ గాయాలపై వివరణ ఇచ్చింది. "రాహుల్ను బీసీసీఐ వైద్యబృఎందం నిశితంగా పరిశీలిస్తుంది. లండన్ వైద్యుల సమన్వయంతో చికిత్స అందిస్తోంది. ఇక నాలుగో టెస్టుకు ముందు జట్టు నుంచి విడుదల అయిన బుమ్రా తిరిగొచ్చాడు.

మరోవైపు వాషింగ్టన్ సుందర్ను స్క్వాడ్ నుంచి రిలీజ్ చేశాం. మార్చి 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే రంజీటఫీ సెమీఫైనల్లో తమిళనాడు తరవున సుందర్ బరిలోకి దిగుతాడు" "సెమీస్ ముగిసిన అనంతరం అవసరాలను బట్టి సుందర్ భారత జట్టుతో చేరుతాడు. కాగా, కుడి చీలమండ సమస్యతో బాధపడున్న మహ్మద్ షమి ఫిబ్రవరి 26న శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ప్రస్తుతం బాగానే కోలుకుంటున్నాడు. త్వరలో బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ)కు వెళ్లి చికిత్స పొందుతాడు" అని ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది. మార్చి 7వ తేదీ నుంచి ఆఖరి టెస్టు ప్రారంభం కానుంది. ఇప్పటికే భారత్ 3-1తో సిరీస్ను కైవసం చేసుకుంది.

టీమిండియా: రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్ , కేఎస్ భరత్ , దేవదత్ పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, ఆకాశ్ దీప్.



# యూనివర్సిటీలు క్రీడలను ప్రోత్సహించాలి

### నేషనల్ అథ్లెటిక్స్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: దేశం లోని అన్ని యూనివర్సిటీలు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం కల్పించి విద్యార్థులను క్రీడల పరంగా ప్రోత్సహించాలని నేషనల్ అథ్లెటిక్స్ కోచ్ మరియు ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ కోరారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం ఉదయం 'ఉద్గమ్ 2024' పేరిట ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించిన రమేష్ వివిధ యూనివర్సిటీలను నుంచి పోటీలకు హాజరైన విద్యా ర్థులను ఉద్దేశించి ప్రసం గించారు.

విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న క్రీడా పటిమను వెలికి తీయాల్సిన బాధ్యత కోచ్ లదే అన్నారు. అటు క్రీడల్లోనూ, ఇటు అథ్లెటిక్స్ లోనూ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తగిన ప్రాధా న్యం కల్పించి వారిని క్రీడల పరంగా ప్రోత్సహించాల న్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ స్థాయి నుంచి ఆసియా క్రీడల స్థాయికి ఎదిగిన వర్సిటీ విద్యార్థుల విజయప్రస్థానాన్ని వివరిం చారు. క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తోన్న ఏపీ ఎస్ఆ ర్ఎం యూనివర్సిటీ యాజమాన్యానికి రమేష్ ప్రత్యేక అభి నందనలు తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ కుమార్ అరోరా మాట్లాడుతూ, రాగల మూడేళ్లలో యూని వర్సిటీ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు కృఎషి చేస్తుంద న్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపా యాలను వర్సిటీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనం తరం క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. మార్చి 2వ తేదీ వరకూ జరిగే ఈ పోటీల్లో 18 టీములు పాల్గొంటున్నాయనీ, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బాల్, చెస్, టెన్నిస్, పవర్లిఫ్టింగ్ క్రీడాంశాల్లో పోటీలు ఉంటాయని స్పోర్ట్స్ డైరెక్టర్ సుస్మితా సింగ్ తెలిపారు. శనివారం సాయంత్రం జరిగే క్రీడల ముగింపు సభలో విజేతలకు బహుమతుల పంపిణీ ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్కుమార్, డీన్లు డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ విష్ణుపథ్, డైరెక్టర్లు సుస్మితా సింగ్, అనిల్ నిగమ్, రేవతి, పంకజ్, సుమ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.



# అందుకే రోహిత్ శర్మను కెప్టెన్ చేశా



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై బీసీసీఐ మా జీ ప్రెసిడెంట్ సౌరవ్ గంగూలీ ప్రశం సల జల్లు కురిపించాడు. భారత జట్టును రోహిత్ అద్భుతంగా నడిపిస్తున్నాడని కొని యాడాడు. సొంతగడ్డపై ఇంగ్లండ్తో జరుగు తున్న ఐదు టెస్ట సిరీస్ను భారత్ మరో మ్యా చ్ మిగిలి ఉండగానే 3-1తో కైవసం చేసు కుంది. తొలి టెస్టో పరాజయం ఎదురైనా.. సీనియర్ ఆటగాళ్లు అందుబాటులో లేకపో యినా.. కుర్రాళ్లతో కలిసి రోహిత్ జట్టుకు అసాధారణ విజయాలు అందించాడు. దాం తో అతని సారథ్యంపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ క్రమంలోనే సౌరవ్ గంగూలీ సైతం రోహిత్ కెప్టెన్సీని కొని యాడాడు. ఈ విజయాలను ఊహించే రోహిత్ శర్మను కెప్టెన్ చేశానని చెప్పుకొ చ్చాడు. ఓ చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో దాదా ఆసక్తికర విషయాలు పంచుకు న్నాడు. 'రోహిత్ శర్మ అసాధారణమైన కెప్టెన్. ఇంగ్లండ్తో జరుగుతున్న టెస్ట్ సిరీస్లో అతను భారత జట్టును అద్భుతంగా నడిపిం చాడు. వన్డే ప్రపంచకప్లోనూ అద్భుతమైన సారథ్యంతో భారత్ను ఫైనల్ చేర్చాడు. అత ను అద్భుతమైన సారథి. ఈ అసాధారణ మైన కెప్టెన్సీ స్కిల్స్ రోహిత్ శర్మకు ఉన్నాయనే అతన్ని నేను కెప్టెన్ చేశాను. కాబట్టి సారథిగా అతను సాధించిన విజ యాలు నన్నేం ఆశ్చర్యపర్చలేదు.'అని గంగూలీ చెప్పుకొచ్చాడు.

భారత ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్ట విష యంలో బీసీసీఐ సరైన నిర్ణయం తీసుకుం దని గంగూలీ అభిప్రాయపడ్డాడు. దేశవాళీ క్రికెట్ ఆడని శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిష న్ల సెంట్రల్ కాంట్రాక్ట్ తొలిగించడం సరైన చర్యేనని అభిప్రాయపడ్డాడు. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ రంజీ ట్రోఫీ ఆడకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నాడు. దేశవాళీ క్రికెట్ ఆడకపోవడం ఇషాన్, అయ్యర్ చేసిన తప్పిదంగా భావిస్తున్నానని తెలిపాడు. 'ఇషాన్, శ్రేయస్లను బీసీసీఐ రంజీ క్రికెట్ ఆడాలని కోరింది. కానీ వారు ఎందుకు ఆడలేదో నాకు అర్థం కావడం లేదు. రంజీ ట్రోఫీ ప్రీమియర్ టోర్నీ. ఇషాన్, అయ్యర్ విషయంలో బీసీసీఐ చేసిన పని సరైనదే. దేశంలో క్రికెట్కు రంజీ ట్రోఫీ ఆధారం. కాంట్రాక్ట్ ప్లేయర్ అయినా కూడా రంజీ క్రికెట్ ఆడాలని బోర్డు ఆశిస్తోంది.'అని గంగూలీ చెప్పుకొచ్చాడు.

# మోహనకృష్ణ ఇంద్రగంటి శివలెంక కృష్ణ ప్రసాద్ కాంబినేషన్‌లో మూడో చిత్రం

శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రేక్షకులకు మంచి మంచి చిత్రాలు అందించి తన అభిరుచి చాటుకున్నారు ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్. అగ్ర కథానాయిక సమంత 'యశోద'తో పాన్ ఇండియా



సక్సెస్ అందుకున్నారు. లెజెండరీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ బయోపిక్ '800'కి సమర్పకులుగా వ్యవహరించారు. ఇప్పుడు ఫీల్ గుడ్ చిత్రాల దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటితో కొత్త సినిమా ప్రారంభించడానికి సిద్ధమయ్యారు. మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణ ప్రసాద్ కలయికలో తొలి సినిమా నాని 'జెంటిల్‌మన్'. బాక్సాఫీస్ విజయంతో పాటు విమర్శకుల ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత సుధీర్ బాబు, అదితీ రావు హైదరీ జంటగా సూపర్ హిట్ సినిమా 'సమ్మోహనం' చేశారు. ఇప్పుడు చేయబోయేది వాళ్ళిద్దరి కలయికలో ముచ్చటగా మూడో సినిమా. ఇందులో ప్రియదర్శి కథానాయకుడిగా నటించనున్నారు. హీరోగా 'బలగం' సినిమాతో ఆయన భారీ విజయం అందుకున్నారు. మార్చి నెలాఖరు నుంచి ఈ సినిమా చిత్రీకరణ మొదలు కానుంది. త్వరలో మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయి.

# భూతద్ధం భాస్కర్ నారాయణ మునుపెన్నడూ చూడని అద్భుతమైన మైథలాజికల్ కంటెంట్

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్ధం భాస్కర్ నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అలరించిన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. మార్చి 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శివ కందుకూరి విలేకరుల సమావేశంలో భూతద్ధం భాస్కర్ నారాయణ విశేషాలని పంచుకున్నారు. క్రైమ్ అండ్ డిటెక్టివ్ థ్రిల్లర్స్ తెలుగులో చాలా వచ్చాయి. డిటెక్టివ్ అనేసరికి చంటబ్బాయ్, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ చిత్రాలు గుర్తుకు వస్తాయి. ఇలాంటి జోనర్ సినిమా చేయాలనుకున్నపుడు ఏదో యునిక్ నెస్ వుంటే తప్పితే చేయకూడదని అనుకున్నాను. ఇలాంటి సినిమాలో భూతద్ధం భాస్కర్ నారాయణ కథ విన్నాను.



ఇందులో ఒక మైథాలజీ ఎలిమెంట్ వుంది. మునుపెన్నడూ ఇలాంటి ఎలిమెంట్ ఏ డిటెక్టివ్ సినిమాలో లేదు. అది నాకు కొత్తగా ఆసక్తికరంగా అనిపించింది. దిష్టి బొమ్మ మనం చూస్తుంటాం. కానీ అసలు అది ఎందుకు వుందనేది పెద్దగా పట్టించుకోము. దాని గురించి చాలా మందికి తెలీదు. దిని గురించి పురాణాల్లో ఒక కథ వుంది. దానిని ఈ కథకు చాలా అద్భుతంగా జోడించాడు దర్శకుడు. దీంతో చాలా కొత్తదనం వుంటుంది. అలా గే ఇందులో డిటెక్టివ్ పాత్ర కూడా చాలా అభిన్నంగా డిజైన్ చేశారు. కథ విన్నప్పుడు ఎంత ఎక్సయిటింగా అనిపించిందో సినిమా చూసినప్పుడు అది మరింతగా పెరిగింది. అవుట్ వుట్ చాలా అద్భుతంగా వచ్చింది. ఖచ్చితంగా ఒక మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నామనే నమ్మకం వుంది. దర్శకుడు పురుషోత్తం రాజ్ గారిది అనంతవురం దగ్గర ఓ విలేజ్. ఇందులో వున్న పాత్రలని ఆయన పల్లె జీవనంలో చూసిన పాత్రల్లా డిజైన్ చేశారు. ఈ కథ కర్ణాటక, తెలంగాణ సరిహద్దుల మధ్య వుండే ఫారెస్ట్ టౌన్ నేపథ్యంలో జరుగుతుంది. ఇందులో డిటెక్టివ్ పాత్రని కూడా అక్కడ వున్న ఓ సహజసిద్ధమైన పాత్రలానే డిజైన్ చేశారు. దీంతో వరల్డ్ బిల్డింగ్ లో ఒక ఫ్రెష్ నెస్ వచ్చింది. వీఎఫ్ఎక్స్ వర్క్ వుండే సినిమా ఇది, మేము మొదట ఎంచుకున్న వీఎఫ్ఎక్స్ టీం ఇచ్చిన అవుట్ వుట్ మాకు తృాప్తిని ఇవ్వలేదు. దీంతో నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా మరో కంపెనీతో మొదటి నుంచి చేయించారు. ఈ విషయంలో నిర్మాతలకు ధన్యవాదాలు చెబుతున్నాను. సీజీ వర్క్ అద్భుతంగా వచ్చింది, ఈ కథ, సినిమాపై వున్న నమ్మకం మరింతగా పెరిగింది. ప్రస్తుతం మైథాలజీకల్ థ్రిల్లర్ జోనర్స్ ని ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తున్నారు. ఇలాంటి సమయంలో సినిమా రావడం మంచి పరిణామం అనిపిస్తోంది. బిజినెస్ పరంగా కూడా నిర్మాతలు చాలా హ్యాపీగా వున్నారు. ఒక నటుడిగా ఇది నాకు ఆనందాన్ని ఇచ్చింది. గీతా ఆర్ట్స్ ఈ సినిమాని విడుదల చేస్తుండటం మాకు మరింత బలాన్ని ఇచ్చింది.

# తంత్రలో అద్భుతమైన కంటెంట్ వుంది

అనన్య నాగళ్ల, ధనుష్ రఘుముద్రి ప్రధాన పాత్రలలో నటించిన 'తంత్ర' క్రియేటివ్ ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వంలో ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్, వైజాగ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్స్ పై నరేష్ బాబు పి, రవి చైతన్య నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 15న గ్రాండ్ గా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ని నిర్వహించింది.

'రామాయణ యుద్ధంలో రావణుడి కొడుకు ఇంద్రజిత్తు, నికుంబళ దేవికి పూజ చేస్తున్నపుడు లక్ష్మణుడు ఆ పూజని పూర్తి చేయనివ్వకుండా వానర సైన్యంతో దాడి చేస్తాడు. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే నికుంబళ దేవి ఒక క్షుద్రదేవత. ఇంద్రజిత్తు తలపెట్టింది క్షుద్రపూజ' అంటూ లక్ష్మణ్ మీసాల తాంత్రిక పూజల గురించే చెప్పే టెర్రిఫిక్ ఎపిసోడ్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది.

ట్రైలర్ బినింగ్ లో కేవలం అనన్యకు మాత్రమే జుట్టు విరబూసుకుని బాత్ రూమ్ లో ఓ పాప కనిపించడం, తర్వాత వచ్చే తాంత్రిక విధానాల సీక్వెన్స్ లు ఇంటెన్స్ హారర్ ఫిల్మ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చాయి. అనన్య, ధనుష్ మధ్య వున్న ప్రేమకథని కూడా చాలా నేచురల్ గా ప్రజెంట్ చేశారు. అనన్య, ధనుష్ పెర్ఫార్మెన్స్ బ్రిలియంట్ గా వుంది. సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ పాత్రలు కూడా ఆకట్టుకున్నాయి. హీరోయిన్ అనన్య నాగళ్ల మాట్లాడుతూ.. 'తంత్ర' ట్రైలర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. చాలా డిఫరెంట్ మూవీ ఇది. నా కెరీర్ బెస్ట్ మూవీ అవుతుందనే నమ్మకం వుంది. వకీల్ సాబ్ అనన్య, మల్లేశం అనన్యకి బదులు తంత్ర అనన్య అని పిలుస్తారని ఆశిస్తున్నాను. (నవ్వుతూ) సినిమా చాలా బాగా వచ్చింది.




# అల్లు అరవింద్ ప్రెజెంట్స్ ఎస్వి18 గ్రాండ్ రివీల్

హీరో శ్రీవిష్ణు, ప్రతిష్టాత్మక ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్ నుండి అద్భుతమైన బర్త్ డే ప్రజెంటేషన్ అందుకున్నారు. 'నిను వీడని నీడను నేనే' ఫేమ్ కార్తీక్ రాజు దర్శకత్వం వహించే అతని నెక్ట్స చిత్రం కోసం ప్రొడక్షన్ హౌస్ శ్రీ విష్ణుతో కొలాబరేషన్ అనౌన్స్ చేసింది . గీతా ఆర్ట్స్‌తో కలిసి, కళ్యా ఫిల్మ్స్ ఈ ప్రాజెక్ట్ను నిర్మిస్తోంది. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్వి18 గ్రాండ్ రివీల్ వీడియో ద్వారా చేశారు. గీతా ఆర్ట్స్ నుండి శ్రీవిష్ణుకి గిఫ్ట్ అందుతుంది. గిఫ్ట్ బాక్స్ లోపల ఒక పజిల్ ఉందని తెలుసుకున్న శ్రీ విష్ణు ఆ పజిల్ని పరిష్కరించినప్పుడు, అది గీతా ఆర్ట్స్ బ్యానర్లో తన కొత్త సినిమా గురించి అని తెలుసుకుంటాడు. చాలా కాలంగా బిగ్ బ్యానర్లో పనిచేయాలని ఎదురుచూస్తున్న శ్రీవిష్ణుకి ఇది ఖచ్చితంగా బిగ్ బర్త్ డే ప్రెజెంటేషన్. ఎస్వి18 ఒక మంచి ప్రేమకథతో పాటు ఫన్ రోలర్కోస్టర్ రైడ్గా ఉండబోతుంది. ప్రముఖ టెక్నీషియన్లు ఈ క్రేజీయస్ట్ కాంబినేషన్ లో సినిమా కోసం పని చేయనున్నారు. మరిన్ని వివరాలు త్వరలో మేకర్స్ తెలియజేస్తారు.



# శ్వాగ్-హ్యూమరస్ కాన్సెప్ట్

హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి 'రాజ రాజ చోర' కంటే ఎక్కువ ఎంటర్ టైనింగ్ గా ఉండబోతున్న మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ కోసం మళ్లీ కలిశారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై వివేక్



కూచిభొట్ల సహ నిర్మాతగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. శ్రీవిష్ణుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మేకర్స్ సినిమా టైటిల్ను అనౌన్స్ చేశారు. సింహం నుండి కిరీటం తీసుకున్న తర్వాత కొత్త నాయకుడిని ఎన్నుకోవడం గురించి అడవిలో జంతువుల మధ్య ఫన్నీ సంభాషణను చూపే కాన్సెప్ట్ వీడియో ద్వారా టైటిల్ అనౌన్స్ చేశారు. సింహం పాత్రకు సునీల్ వాయిస్ ఓవర్ ఇవ్వగా, కోతి పాత్రకు గంగవ్వ వాయిస్ ఓవర్ ఇచ్చింది. చివరగా, టైటిల్ 'శ్వాగ్' అని రివీల్ అయ్యింది. రాజుగా కనిపించిన శ్రీవిష్ణు కాన్సెప్ట్ వీడియోలో "మగవాడి ఉనికిని నిలబెట్టిన మా శ్వాగణిక వంశానిది' అని చెప్పిన డైలాగు ఆకట్టుకుంది. టీజర్, హిలేరియస్ కాన్సెప్ట్ వీడియోను బట్టి చూస్తే, శ్వాగ్ చిత్రం యూనిక్ కాన్సెప్ట్తో అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్గా ఉండబోతోందని అర్థమౌతోంది. రాజ రాజ చోరా కోసం పనిచేసిన దాదాపు అదే టీమ్ 'శ్వాగ్' కోసం కూడా పని చేస్తుంది. వేదరామన్ శంకరన్ కెమెరా డీవోపీ పని చేస్తుండగా, వివేక్ సాగర్ సంగీతం సమకురుస్తున్నారు. విప్లవ్ నిషాదం ఎడిటర్. జిఎం శేఖర్ ఆర్ట్ డిపార్ట్మెంట్ని చూస్తుండగా, నందు మాస్టర్ స్టంట్స్ని పర్యవేక్షిస్తున్నారు.

# సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రేక్షకులకు కన్నుల పండగ

ఒకవైపు సినీ స్టార్స్, మరోవైపు క్రికెట్ ఈ అద్భుతమైన క్రీడా ఉత్సవానికి వేదికైన సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రేక్షకులకు కన్నుల పండగ. తెలంగాణ టూరిజం ఇందులో భాగం కావడం ఆనందంగా వుంది" అన్నారు తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృాఎష్ణారావు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్-సీజన్ 10 లో భాగంగా మార్చి 1వ తేదీ నుంచి హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో మ్యాచులు జరుగనున్నాయి. తెలంగాణ టూరిజంలో సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో భాగమైయింది. ఈ నేపథ్యంలో



తెలుగు వారియర్స్ టీమ్ గ్రాండ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృాఎష్ణారావు మాట్లాడుతూ.. ప్రపంచ నలుమూలల సినీ, క్రీడా అభిమానులను, ప్రేక్షకులని ఈ లీగ్ ద్వారా అలరిస్తున్న ఎనిమిది జట్ల సభ్యులకు, నిర్వాహకులకు అభినందనలు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు ఆరోగ్యాన్ని అందిస్తాయి. సినీ స్టార్స్ ఈ విషయంలో అవగాహ కల్పిస్తే ఆ సందేశం ప్రజలకు మరింతగా చేరువౌతుంది. ఇలాంటి కార్యక్రమలకు మా ప్రభుత్వం, టూరిజం సహకారం ఎప్పుడూ వుంటుంది'అన్నారు. తెలుగు వారియర్స్ టీమ్ సభ్యుడు, హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ.. మంత్రి జూపల్లి కృాఎష్ణారావు గారికి ధన్యవాదాలు. తెలంగాణ టూరిజం సిసిఎల్ లో భాగం కావడం ఆనందంగా వుంది. టూరిజంను ప్రమోట్ చేయడానికి మా వంతు ప్రయత్నిస్తాం. సిసిఎల్ పదో సీజన్ ఇది. ఈ పదేళ్ళలో లీగ్ గొప్పగా ఎదిగింది. విష్ణువర్ధన్ ఇందూరిగారి థాంక్స్. మార్చి 1, 2 తేదిల్లో మ్యా చులు ఆడుతున్నాం. అందరూ స్టేడియంకు వచ్చి సపోర్ట్ చేయాలి' అని కోరారు.



# కృతి ఒప్పుకుందా?

కృాతి శెట్టి ఫస్ట్ సినిమాతో ఎలాగైతే సూపర్ క్రేజ్ తెచ్చుకుందో అదే ఫాంతో ఒక అరడ జను సినిమాల దాకా చేసింది. ఆ తర్వాత అనూ హ్యంగా అమ్మడికి బ్యాడ్ లక్ వెంటాడింది. సిని మాలన్నీ ఫ్లాప్ అవుతుండటంతో కృతి శెట్టికి ఆఫర్లు తగ్గాయి. రామ్ తో చేసిన ది వారియర్ ఇచ్చిన షాక్ తో కృాఎతి శెట్టికి మరో ఆఫర్ కూడా లేకుండా పోయింది. అయితే ప్రస్తుతం శర్వానంద్ 35వ సినిమాలో ఛాన్స్ అందుకుంది కృతి శెట్టి. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తుంది. శ్రీరాం ఆదిత్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ కొంత భాగం ఫారిన్‌లో జరువుకు న్నారని తెలుస్తుంది. ఈ సినిమాలో నాలుగేళ్ల బాబు ఇంపార్టెంట్ రోల్‌లో నటిస్తున్నాడని శ్రీరాం ఆదిత్య తనయుడు ఆ పాత్రలో నటిస్తున్నారట. అందుకే ఈ సినిమాకు బిఓబి అని లేదా మనమే అనే టైటిల్స్ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కృతి శెట్టి రొమాంటిక్ రోల్ చేసిందని తెలుస్తుంది. సినిమాలో అమ్మడు లిప్ లాక్ కూడా ఇచ్చిందని టాక్. అవకాశాలు తగ్గుతున్నాయి అనుకున్న టైంలో హీరోయిన్స్ గేరు మార్చక తప్పదు. ఈ క్రమంలో కృాఎతి శెట్టి కూడా ఈమధ్య గ్లామర్ ఫోటో షూట్స్‌తో ఫాలోవర్స్‌ని అలరిస్తుంది. అది చాలదు అన్నట్టు ఇప్పుడు సినిమాల్లో గ్లామర్ రోల్స్, లిప్ లాక్స్ కి రెడీ అంటుందట. అందులో భాగంగా చేతిలో ఉన్న శర్వానంద్ సినిమాలో కూడా కృాఎతి శెట్టి లిప్ లాక్ ఇచ్చిందని టాక్. వాటిని దాటే రిస్క్ చేయరు. కానీ కొంతమంది మాత్రం అవకాశాలు సన్నగిల్లుతున్నాయ్ అనిపించినప్పుడు కాస్త గ్లామర్ డోస్ పెంచుతారు. కృాఎతి శెట్టి కూడా అవకాశాల కోసం ఇన్నాళ్లు పెట్టుకున్న కండీషన్స్ కొన్నిటిని సడలిస్తుందని తెలుస్తుంది. కథల ఎంపిక వల్లనో లేదా అమ్మడి బ్యాడ్ లక్ వల్లో తెలియదు కానీ మొదటి 3 సినిమాలు హిట్ కొట్టిన కృాఎతి శెట్టి ఆ తర్వాత హిట్ సినిమా కోసం యుద్ధం చేస్తుంది. మరి శర్వాతో చేస్తున్న ఈ సినిమా ఆమెను హిట్ ట్రాక్ లో పడేస్తుందా లేదా అన్నది చూడాలి.

# వళరి ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్ గా వుంది

శ్రీరామ్, రితికా సింగ్ ప్రధాన పాత్రలలో నటించిన యూనిక్ హారర్ మూవీ వళరి. ఎం మృాతిక సంతోషిణి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి కె సత్య సాయిబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. తెలుగు ఓటీటీ వేదిక ఈటీవీ విన్లో మార్చి 6వ తేదీ నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యం బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా వళరి ట్రైలర్ ని గ్రాండ్ గా రిలీజ్ చేశారు.వెంకటావురం బంగ్లా డీటెయిల్స్ కావాలి.. ఆ బంగ్లా గురించి మీకు తెలుసా? అది దెయ్యాల కొంప.. ఇలా మూడు డిఫరెంట్ క్యారెక్టర్స్ చెప్పే డైలాగ్స్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ట్రైలర్ లో హారర్ ఎలిమెంట్స్ ఎక్స్ ట్రార్డినరీగా వున్నాయి. రితికా సింగ్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్‌తో కట్టిపడేసింది. శ్రీరామ్ పాత్ర కూడా కీలకంగా వుంది. దర్శకురాలు మృాతిక సంతోషిణి చాలా గ్రిప్పింగ్ నేరేషన్ తో ఈ సినిమాని రూపొందించారని ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతుంది. కెమరాపనితనం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ప్రొడక్షన్ డిజైన్ టాప్ క్లాస్‌లో వున్నాయి. మొత్తానికి ట్రైలర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది.



# మతిపోగొట్టే యానిమల్ బ్యూటీ

యానిమల్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిన ముద్దుగుమ్మ తృాఎప్తి డిమ్రి. సినిమాలో ఈ అమ్మడు కనిపించేది కొద్ది సమయం అయినా కూడా అత్యంత కీలకమైన పాత్రలో కనిపించింది. అంతే కాకుండా తన అందంతో ఆకట్టుకుంది. కుర్రకారు హృదయాలను బేజారు చేసింది. తృాఎప్తి డిమ్రి యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్ ఈ మధ్య కాలంలో రెగ్యులర్ గా వైరల్ అవుతున్న విషయం తెల్సిందే. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజ్ పై ఇలా సందడి చేసింది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు అందుకు తగ్గ ఔట్ ఫిట్ తో తృాప్తి భలే అందంగా ఉందే అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అఘోరా విశ్వక్ యానిమల్ సినిమాకు సీక్వెల్ గా రూపొందబోతున్న యానిమల్ పార్క్ లో తృాప్తి పాత్ర మరింత ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయని బాలీవుడ్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. యానిమల్ సినిమా తర్వాత తృాప్తికి బాలీవుడ్ నుంచి పలు ఆఫర్లు వస్తున్నాయని కూడా తెలుస్తోంది. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉండటం ద్వారా మరింత ఈ అమ్మడు పావులారి టీని సొంతం చేసుకున్నట్లు అవుతుందని కొందరు అంటున్నారు. ఇక హీరోయిన్‌గా ముందు ముందు తృాప్తి స్టార్ హీరోయిన్స్‌కి పోటీగా నిలవడం ఖాయం అంటూ ఈమె అందాల ఫోటోలు చూసిన వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044